


PRGI NO: TGTEL/25/A5314

# అర్జున్ సమాచారం

www.arjunsamaachaaram.in

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : లింగం రాజయ్య

బ్యూరో చీఫ్ : గిరవెన రాకేష్




మంచిర్యాల హైదరాబాద్ రంగారెడ్డి | epaper.arjun saamaacharam.com | మంగళవారం 8, సెప్టెంబర్ 2026 | సంపుటి :1 సంచిక : 235 | పేజీలు : 8 , వెల.2.00



ఎమ్మెల్సీ తాతా మధు వ్యాఖ్యలు..

## అసెంబ్లీ స్పీకర్ భావోద్వేగం

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు సమాచారం. ఈ వ్యాఖ్యలపై స్పీకర్ మనస్తాపం వ్యక్తం చేశారు. స్పీకర్‌ను కలిసి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సంఘీభావం తెలిపారు.అయితే, స్పీకర్‌పై తాతా మధు అనుచిత వ్యాఖ్యలు చేసిన వీడియోను సీఎంవో విడుదల చేసింది. ఈ క్రమంలోనే తాతా మధుపై చర్యలకు శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. సభ నుంచి తాతా మధును బహిష్కరించే యోచనలో చైర్మన్ ఉన్నారు.అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను అవమానించేలా బీఆర్ఎస్ సభ్యులు మాట్లాడారని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

2



ఉద్యోగాల పేరుతో మోసం..

## యూట్యూబర్ నందన అరెస్ట్

యూట్యూబర్ నందనను శంషాబాద్ ఎయిర్‌పోర్టు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నందనపై లుక్‌అవుట్ నోటీసులు జారీ కావడంతో శంషాబాద్ ఎయిర్‌పోర్టులో తనను గుర్తించారు. ఎయిర్‌పోర్టులో ఆమెను అదుపులోకి తీసుకున్న అనంతరం ఇబ్రహీంపట్నం పోలీసులకు.. ఆర్‌జీఐఏ పోలీసులు అప్పగించారు. లండన్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ భారీగా డబ్బులు వసూలు చేసినట్లు నందన దంపతులపై ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలోనే పలువురు బాధితులు పోలీసులను ఆశ్రయించినట్లు సమాచారం.

2



స్పీకర్‌పై తాతా మధు వ్యాఖ్యలు

## సరికాదు.. బీజేపీ ఎమ్మెల్యేలంతా ఖండిస్తున్నాం: ఏలేటి

అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలపై బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి స్పందించారు. ఈరోజు (సోమవారం) శాసనసభలో మాట్లాడుతూ.. స్పీకర్‌పై ఎమ్మెల్సీ తాత మధు అలా మాట్లాడటం సరికాదన్నారు. మధు మాట్లాడిన భాషను బీజేపీ ఎమ్మెల్యేలమంతా ఖండిస్తున్నామని చెప్పారు. అపోజిషన్ లీడర్ కేసీఆర్ కూడా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

ఎమ్మెల్సీ తాతా మధు వ్యాఖ్యలపై

# అసెంబ్లీలో దుమారం

- కేసీఆర్ క్షమాపణ చెప్పాలి.. మధును డిస్మిస్ చేయాలి
- స్పీకర్ చైర్‌ను అవమానిస్తే స్పందించాల్సిన అవసరం బీజేపీకి లేదా
- ఇది స్పీకర్ చైర్ గౌరవానికి సంబంధించిన విషయం
- ఇది 4 కోట్ల మంది తెలంగాణ ప్రజలకు జరిగిన అవమానం
- దూషించాలని కేసీఆరే పురిగొల్పి పంపించారు
- సభ్య సమాజానికే జరిగిన అవమానం ఇది
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

2 లో..



శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు వ్యాఖ్యలపై అసెంబ్లీలో దుమారం చెలరేగింది. ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగిస్తూ.. చీకటి మిత్రులను కాపాడేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో చర్చలు జరిగిన తర్వాతే నిర్ణయాలు జరుగుతాయని.. నిర్ణయాలు జరిగిన తర్వాత చర్చలు జరగవని స్పష్టం చేశారు. అన్ని అంశాలపై చర్చకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. బీజేపీ లేవనెత్తిన అంశాలపైనా చర్చ జరుగుతుందన్నారు. స్పీకర్ చైర్‌ను అవమానిస్తే స్పందించాల్సిన అవసరం బీజేపీకి లేదా అని ప్రశ్నించారు. సభ్యుల హక్కులను కాపాడే స్పీకర్‌ను అవమానించారని మండిపడ్డారు. అత్యంత అవమానకరంగా స్పీకర్‌నుద్దేశించి మాట్లాడితే.. ఇంతకంటే చర్చకు ప్రాధాన్యమున్న అంశం ఇంకేముంటుందని సీఎం అడిగారు. ఇది స్పీకర్ చైర్ గౌరవానికి సంబంధించిన విషయంగా చెప్పుకొచ్చారు. సభాపతి గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. బీఆర్ఎస్ వేసిన అపవాదు, దుర్మార్గాలను బీజేపీ ఎందుకు కాపాడుతోందని ప్రశ్నించారు. సమాజం తలదించుకునేలా బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఇవాళ తెలంగాణకు చీకటిరోజని అన్నారు.

అక్క చీర లాగితే తమ్ముడు

## ఊరుకుంటాడా: హరీశ్ రావు



2

తెలంగాణ అసెంబ్లీ గేటు వద్ద మాజీ మంత్రి సునీతా లక్ష్మారెడ్డి చీరను పోలీసులు లాగారంటూ బీఆర్ఎస్ ఆరోపణలు గుప్పిస్తోంది. ఈ అంశంపై మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఇది బ్లాక్ డే అని అన్నారు. చీర లాగి సునీతా లక్ష్మారెడ్డిని అవమానించారని మండిపడ్డారు.



2

## రాంచందర్ రావు అరెస్ట్.. తోపులాట.. ఉద్రిక్తత

తెలంగాణ అసెంబ్లీ ముట్టడికి యత్నించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావును పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ క్రమంలో అక్కడ తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. బీజేపీ శ్రేణులను పోలీసులు ఎప్పటికప్పుడు అరెస్ట్ చేస్తున్నారు.

స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు..

## ఎమ్మెల్సీపై చర్యలకు సిద్ధమవుతున్న మండలి చైర్మన్

తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో స్పీకర్‌పై మధు అనుచిత వ్యాఖ్యల వీడియోను సీఎంవో విడుదల చేసింది. తాతా మధుపై చర్యలకు శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సిద్ధమవుతున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఖమ్మం స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా తాతా మధు కొనసాగుతున్న విషయం తెలిసిందే.

2



## నేను స్పీకర్‌ని ఏమీ అనలేదు: తాతా మధు

ఇంటర్నెట్ డెస్క్,



తెలంగాణ అసెంబ్లీ గేటు వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు (తాతా మధుసూదన్) పోలీసులతో, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు సమాచారం. ఈ వ్యాఖ్యలపై తాతా మధు క్లారిటీ ఇచ్చారు. తాను స్పీకర్‌ను ఏం అనలేదని.. కావాలని తనపై దుష్ప్రచారం చేశారని స్పష్టం చేశారు. తాను స్పీకర్ చైర్‌ను ఎంతో గౌరవిస్తానని తాతా మధు వ్యాఖ్యానించారు.



2

కేసీఆర్ పాదయాత్ర చేస్తే ప్రజలు

## నవ్వుతారు: మంత్రి ఉత్తమ్

మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుపై తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ పాదయాత్ర చేస్తే ప్రజలు నవ్వుతారని సెటైర్లు గుప్పించారు. కూలిపోయిన కాళేశ్వరం దగ్గరకు సిగ్గు లేకుండా ఎలా పోతారు.? అని ప్రశ్నించారు. ఈరోజు (సోమవారం) అసెంబ్లీ మీడియా హాల్లో మంత్రి ఉత్తమ్ చిట్‌చాట్ చేశారు. నీళ్ల సమస్యకు రెండే కారణాలు ఉన్నాయని తెలిపారు. కేసీఆర్, ఎల్‌నినో రెండు కారణాలతోనే నీళ్ల సమస్యలు వచ్చాయని పేర్కొన్నారు.

# ఎమ్మెల్సీ తాతా మధు వ్యాఖ్యలపై అసెంబ్లీలో దుమారం

## ఎమ్మెల్సీ తాతా మధు వ్యాఖ్యలు.. అసెంబ్లీ స్పీకర్ భావోద్వేగం

హైదరాబాద్,

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు సమాచారం. ఈ వ్యాఖ్యలపై స్పీకర్ మనస్తాపం వ్యక్తం చేశారు. స్పీకర్‌ను కలిసి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సంఘీభావం తెలిపారు. అయితే, స్పీకర్‌పై తాతా మధు అనుచిత వ్యాఖ్యలు చేసిన వీడియోను సీఎంవో విడుదల చేసింది. ఈ క్రమంలోనే



తాతా మధుపై చర్యలకు శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. సభ నుంచి తాతా మధును బహిష్కరించే యోచనలో చైర్మన్ ఉన్నారు. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను అవమానించేలా బీఆర్ఎస్ సభ్యులు మాట్లాడారని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పీకర్ వ్యవస్థపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్పీకర్ గౌరవాన్ని కాపాడే బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. బీజేపీకి కూడా బాధ్యత ఉందని చెప్పారు. బీజేపీ నేతలు సభకు సహకరించాలని కోరారు. స్పీకర్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతామధు అవమానించడంపై బీజేపీ వైఖరి చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ సభ్యులు సభలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్ రూల్స్ పాటించలేదని.. ఇప్పుడు ప్రతిపక్షంలోనూ రూల్స్ పాటించట్లేదని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆగ్రహించారు.

## ఉద్యోగాల పేరుతో మోసం.. యూట్యూబర్ నందన అరెస్ట్

హైదరాబాద్,

యూట్యూబర్ నందనను శంషాబాద్ ఎయిర్‌పోర్టు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నందనపై లుక్‌అవుట్ నోటీసులు జారీ కావడంతో శంషాబాద్ ఎయిర్‌పోర్టులో తనను గుర్తించారు. ఎయిర్‌పోర్టులో ఆమెను అదుపులోకి తీసుకున్న అనంతరం ఇబ్రహీంపట్నం పోలీసులకు.. ఆర్‌జీఐఏ పోలీసులు అప్పగించారు. లండన్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ భారీగా డబ్బులు వసూలు చేసినట్లు నందన దంపతులపై ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలోనే పలువురు బాధితులు పోలీసులను ఆశ్రయించినట్లు సమాచారం. బాధితుల ఫిర్యాదుతో పోలీసులు రంగంలోకి దిగారు. ఈ క్రమంలోనే యూట్యూబర్ నందనను శంషాబాద్ ఎయిర్‌పోర్టు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఉద్యోగాల పేరుతో పలువురి నుంచి డబ్బులు వసూలు చేసిన వ్యవహారంలో పోలీసులు సీరియస్‌గా దర్యాప్తు చేపట్టారు. నందనపై ఉన్న కేసులు, లుక్‌అవుట్ నోటీసుల ఆధారంగా తదుపరి చర్యలకు పోలీసులు సిద్ధమయ్యారు.

## స్పీకర్‌పై తాతా మధు వ్యాఖ్యలు సరికాదు.. బీజేపీ ఎమ్మెల్యేలంతా ఖండిస్తున్నాం: ఏలేటి

హైదరాబాద్,

అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలపై బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి స్పందించారు. ఈరోజు(సోమవారం) శాసనసభలో మాట్లాడుతూ.. స్పీకర్‌పై ఎమ్మెల్సీ తాత మధు అలా మాట్లాడటం సరికాదన్నారు. మధు మాట్లాడిన భాషను బీజేపీ ఎమ్మెల్యేలమంతా ఖండిస్తున్నామని చెప్పారు. అపోజిషన్ లీడర్ కేసీఆర్ కూడా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. తాత మధు కావాలని అలా మాట్లాడారా? లేక ఎవరైనా మాట్లాడించారా? అని ప్రశ్నించారు. ఈ వ్యవహారానికి సంబంధించి తాతా మధును బర్తరఫ్ చేయాలన్నారు. 22ూ పై స్వయంగా మంత్రి క్షమాపణలు చెప్పారని... 22 ఏ నెపాన్ని అధికారులపై మోపుతామంటే ఊరుకోమని ఏలేటి అన్నారు. సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపిస్తామని మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇస్తే ఆందోళన విరమిస్తామని వెల్లడించారు. దీనిపై సమాధానం చెప్పకుండా ఏదేదో మాట్లాడుతున్నారని.. డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు. ధరణిపై ఫోరెన్సిక్ ఆడిట్ జరిగిందా అని ప్రశ్నించారు. ఒకవేళ జరిగితే పబ్లిక్ డొమైన్‌లో ఎందుకు పెట్టలేదని ప్రశ్నిస్తూ.. ఆ నివేదికలను బయటపెట్టాలని ఏలేటి మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు.

## అక్క చీర లాగితే తమ్ముడు ఊరుకుంటాడా: హరీశ్ రావు

హైదరాబాద్,

తెలంగాణ అసెంబ్లీ గేటు వద్ద మాజీ మంత్రి సునీతా లక్ష్మారెడ్డి చీరను పోలీసులు లాగారంటూ బీఆర్ఎస్ ఆరోపణలు గుప్పిస్తోంది. ఈ అంశంపై మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఇది బ్లాక్ డే అని అన్నారు. చీర లాగి సునీతా లక్ష్మారెడ్డిని అవమానించారని మండిపడ్డారు. 'మా చెల్లెమ్మ చీర లాగితే ఆవేశం రాదా.. అక్క చీర లాగితే తమ్ముడు చూస్తూ ఊరుకుంటాడా' అని ప్రశ్నించారు. అంతే కాకుండా, పోలీసులు సబితా ఇంద్రారెడ్డి గొంతు నులిమారని... జగదీష్‌రెడ్డిని కిందపడేసి తొక్కారని చెప్పారు. తమ టీషర్టులపై అభ్యంతరకర నినాదాలు లేవని వెల్లడించారు. నిరసన టీషర్టులతో రాహుల్, ప్రియాంక పార్లమెంట్‌కు వెళ్లలేదా అని ప్రశ్నించారు. వారికో న్యాయం.. మాకో న్యాయమా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షం లేకుండానే చర్చ జరపాలని చూస్తున్నారంటూ హరీశ్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

### కేసీఆర్ క్షమాపణ చెప్పాలి.. మధును డిస్మిస్ చేయాలి

### స్పీకర్ చైర్‌ను అవమానిస్తే స్పందించాల్సిన అవసరం బీజేపీకి లేదా

### ఇది స్పీకర్ చైర్ గౌరవానికి సంబంధించిన విషయం

### ఇది 4 కోట్ల మంది తెలంగాణ ప్రజలకు జరిగిన అవమానం

### దూషించాలని కేసీఆరే పురిగొల్పి పంపించారు

### సభ్య సమాజానికే జరిగిన అవమానం ఇది

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు వ్యాఖ్యలపై అసెంబ్లీలో దుమారం చెలరేగింది. ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగిస్తూ.. చీకటి మిత్రులను కాపాడేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో చర్చలు జరిగిన తర్వాతే నిర్ణయాలు జరుగుతాయని.. నిర్ణయాలు జరిగిన తర్వాత చర్చలు జరగవని స్పష్టం చేశారు. అన్ని అంశాలపై చర్చకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. బీజేపీ లేవనెత్తిన అంశాలపైనా చర్చ జరుగుతుందన్నారు. స్పీకర్ చైర్‌ను అవమానిస్తే స్పందించాల్సిన అవసరం బీజేపీకి లేదా అని ప్రశ్నించారు. సభ్యుల హక్కులను కాపాడే స్పీకర్‌ను అవమానించారని మండిపడ్డారు. అత్యంత అవమానకరంగా స్పీకర్‌నుద్దేశించి మాట్లాడితే.. ఇంతకంటే చర్చకు ప్రాధాన్యమున్న అంశం ఇంకేముంటుందని సీఎం అడిగారు. ఇది స్పీకర్ చైర్ గౌరవానికి సంబంధించిన విషయంగా చెప్పుకొచ్చారు. సభాపతి గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. బీఆర్ఎస్ వేసిన అపవాదు, దుర్మార్గాలను బీజేపీ ఎందుకు కాపాడుతోందని ప్రశ్నించారు. సమాజం తలదించుకునేలా బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఇవాళ తెలంగాణకు చీకటిరోజని అన్నారు. ఇది 4 కోట్ల మంది తెలంగాణ ప్రజలకు జరిగిన అవమానమని తెలిపారు. దూషించాలని కేసీఆరే పురిగొల్పి పంపించారని ఆరోపించారు. సభ్య సమాజం సహించలేని భాష మాట్లాడారంటూ సీఎం వ్యాఖ్యానించారు. సభాపతిని దూషించడం అందరికీ అవమానకరమన్నారు. స్పీకర్‌పై అభ్యంతరకరంగా మాట్లాడిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధును సమర్థించాలని బీజేపీ చూస్తోందా అని ప్రశ్నించారు. అందరం ముక్తకంఠంతో ఖండించాల్సిన సమయమిది అని చెప్పుకొచ్చారు. ఈ విషయంలో రాజకీయాలకు అతీతంగా ఆలోచించాలని సూచించారు. దళిత వ్యక్తిని ప్రతిపక్ష నేతగా చూడలేకపోతున్నారని సీఎం అన్నారు. బీఆర్ఎస్ దళిత వ్యతిరేక ఆలోచనను సరిదిద్దకపోతే భవిష్యత్ తరాలు ఈ సభను క్షమించవన్నారు. ఈ రకమైన అవమానం ఎప్పుడూ, ఎక్కడా జరగలేదని వ్యాఖ్యానించారు. ఈ అంశానికి సంబంధించి



రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాదు.. సభ్య సమాజానికే జరిగిన అవమానం ఇది అని ముఖ్యమంత్రి అన్నారు. ఇవాళ తెలంగాణ ఆత్మగౌరవానికే గాయమైందని.. స్పీకర్‌పై అత్యంత అసభ్యకరంగా మాట్లాడారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక దళిత వ్యక్తిని సీఎం చేస్తానని, దళితులకు 3 ఎకరాలు ఇస్తామని చెప్పి కేసీఆర్ మోసం చేశారని మండిపడ్డారు. దళిత ఉప ముఖ్యమంత్రిని బర్తరఫ్ చేసిన ఘనత కేసీఆర్‌ది అంటూ కేసీఆర్ తక్షణమే క్షమాపణ చెప్పాలని సీఎం డిమాండ్ చేశారు. స్పీకర్ చైర్‌ను అభ్యంతరకర భాష మాట్లాడిన ఎమ్మెల్సీ తాతా మధును బీఆర్ఎస్ డిస్మిస్ చేయాలన్నారు. తాతా మధుతో రాజీనామా చేయించాలని.. లేకపోతే బర్తరఫ్ చేయాలన్నారు. తాము ఏం మాట్లాడినా వెనుక కేసీఆర్ ఉన్నారని బీఆర్ఎస్ నేతలు ఇష్టానుసారం మాట్లాడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు.. ఎమ్మెల్సీపై చర్యలకు సిద్ధమవుతున్న మండలి చైర్మన్

హైదరాబాద్,

తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో స్పీకర్‌పై మధు అనుచిత వ్యాఖ్యల వీడియోను సీఎంవో విడుదల చేసింది. తాతా మధుపై చర్యలకు శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సిద్ధమవుతున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఖమ్మం స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా తాతా మధు కొనసాగుతున్న విషయం తెలిసిందే. సభ నుంచి తాతా మధును బహిష్కరించే యోచనలో మండలి చైర్మన్ ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. మధు వ్యవహారంపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే, ఈ వ్యాఖ్యలను స్పీకర్, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తీవ్రంగా ఖండించారు.

తాతా మధుపై చర్యలు తీసుకోవాల్సిందే: మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

తాతా మధుపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సీరియస్ అయ్యారు. ఆయనపై చర్యలు తీసుకోవాల్సిందేనని డిమాండ్ చేశారు. అసెంబ్లీకి సుప్రీం స్పీకర్.. స్పీకర్‌ను ఎవరు తిట్టినా తప్పేనని చెప్పారు. స్పీకర్ సభకు అధిపతి అని.. ఆయనపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైనది కాదని అన్నారు. ఏమీ అనకపోయినా తనను, సంపత్‌ను సస్పెండ్ చేశారని తెలిపారు. స్పీకర్‌పై అనుచితంగా మాట్లాడితే క్షమించకూడదని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హెచ్చరించారు.

తాత మధు సభ్యత్వం రద్దు చేయాలి: మంత్రి సీతక్క

అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను ధూషించిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు సభ్యత్వాన్ని వెంటనే రద్దు చేయాలని తెలంగాణ మంత్రి సీతక్క డిమాండ్ చేశారు. స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణమని పేర్కొన్నారు. తాత మధును ఆ పార్టీ నుంచి బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ తక్షణం బహిష్కరించాలని మంత్రి సీతక్క డిమాండ్ చేశారు.

తాత మధుపై చర్యలు తీసుకోవాలి: ఎంపీ మల్లు రవి

స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన తాత మధుపై చర్యలు తీసుకోవాలని ఎంపీ మల్లు రవి డిమాండ్ చేశారు. ఎస్సీ స్పీకర్‌పై మధు అనుచిత వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని పట్టుబట్టారు. ఈ విషయంపై శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి లేఖ రాస్తానని అన్నారు. ఇవి దళితులపై జరుగుతున్న దాడులని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు స్పందించి పార్టీ పరమైన చర్యలు తీసుకోవాలని ఎంపీ మల్లు రవి డిమాండ్ చేశారు.

ఎమ్మెల్సీ తాతా మధు వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సీరియస్

ఎమ్మెల్సీ తాతా మధు వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సీరియస్ అయ్యారు. ఆయన చేసిన అనుచిత వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నిరసనలో మధు అభ్యంతరకరంగా మాట్లాడటంపై ధ్వజమెత్తారు. మరోసారి ఎన్నికల్లో పోటీ చేయకుండా.. చర్యలు తీసుకోవాలని, సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు.

దళితులను తాతా మధు అవమానించారు:అద్దంకి దయాకర్

దళితులను తాతా మధు అవమానించారని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ పదవి నుంచి తాతా మధును తొలగించాలని డిమాండ్ చేశారు. దళితులంటే బీఆర్ఎస్‌కు చిన్నచూపు అని విమర్శించారు. ఆయన మాట్లాడిన మాటలను కేసీఆర్, కేటీఆర్‌పై వాడితే ఎలా ఉంటుంది? అని ప్రశ్నించారు. సభకు వచ్చి కేసీఆర్ క్షమాపణలు చెప్పాలని అద్దంకి దయాకర్ డిమాండ్ చేశారు.

స్పీకర్‌కు తాతా మధు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి: ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిన్న ఎర్రవల్లి ఫాంహౌస్‌లో సమావేశం పెట్టి నేర్పించింది ఇదేనా? అని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ప్రశ్నించారు. స్పీకర్‌ని దూషించినందుకు తాతా మధు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే కేసీఆర్ కావాలనే ఇలా మాట్లాడించారని అనుకోవాల్సి వస్తుందని ధ్వజమెత్తారు.

## రాంచందర్‌రావు అరెస్ట్.. తోపులాట.. ఉద్రిక్తత

హైదరాబాద్,

తెలంగాణ అసెంబ్లీ ముట్టడికి యత్నించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావును పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ క్రమంలో అక్కడ తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఈరోజు(సోమవారం) ఉదయం నుంచి దశలవారీగా అసెంబ్లీ ముట్టడికి వస్తున్న బీజేపీ శ్రేణులను పోలీసులు ఎప్పటికప్పుడు అరెస్ట్ చేస్తున్నారు. వరుసగా అసెంబ్లీ ముట్టడికి కమలం పార్టీ నేతలు రావడంతో అక్కడ గందరగోళ పరిస్థితి నెలకొంది. మరోసారి అసెంబ్లీ ముట్టడికి బీజేపీ యత్నించడంతో.. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు సహా పలువురు కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రాంచందర్‌రావు అరెస్ట్ సందర్భంలో తోపులాట చోటు చేసుకుంది. దీంతో గన్‌పార్క్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. బీజేపీ తెలంగాణ చీఫ్‌ను పోలీసులు తీసుకెళ్లకుండా రోడ్డుపై పడుకుని మరీ బీజేవైఎం నేతలు నిరసనకు దిగారు. రాంచందర్ రావును తీసుకెళ్తున్న పోలీస్ వాహనంపైకి బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు గణేష్ కుండే ఎక్కడంతో.. వెంటనే పోలీసులు అతడిని లాగి పడేశారు. ఆ వెంటనే పలువురు కార్యకర్తలు కారుకు అడ్డంగా పడుకున్నారు. పోలీసులు వారిని చెదరగొట్టి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని అక్కడి నుంచి తీసుకెళ్లేందుకు యత్నించారు. దీంతో అసెంబ్లీ వద్ద బీజేపీ నేతలు, పోలీసుల మధ్య తోపులాట జరిగింది. ఈ క్రమంలో ఇద్దరు కార్యకర్తలకు చేతులు విరగగా, పలువురు కార్యకర్తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు యత్నిస్తున్నారు. వరుసగా బీజేపీ నేతల ముట్టడితో అసెంబ్లీ పరిసర ప్రాంతాల్లో హైటెన్షన్ నెలకొంది.

## కేసీఆర్ పాదయాత్ర చేస్తే ప్రజలు నవ్వుతారు: మంత్రి ఉత్తమ్

హైదరాబాద్,

మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుపై తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ పాదయాత్ర చేస్తే ప్రజలు నవ్వుతారని సెటైర్లు గుప్పించారు. కూలిపోయిన కాళేశ్వరం దగ్గరకు సిగ్గు లేకుండా ఎలా పోతారు.? అని ప్రశ్నించారు. ఈరోజు (సోమవారం) అసెంబ్లీ మీడియా హాల్లో మంత్రి ఉత్తమ్ చిట్‌చాట్ చేశారు. నీళ్ల సమస్యకు రెండే కారణాలు ఉన్నాయని తెలిపారు. కేసీఆర్, ఎల్‌నినో రెండు కారణాలతోనే నీళ్ల సమస్యలు వచ్చాయని పేర్కొన్నారు.


**కేసీఆర్ ఇంట్లో పడుకుంటే బెటర్..**

నీళ్ల విషయంలో కేసీఆర్‌కి నాలెడ్జ్ లేదని మంత్రి ఉత్తమ్ విమర్శించారు. కేసీఆర్ ఇంట్లో పడుకుంటే బెటర్ అని హితవు పలికారు. అసభ్య వ్యాఖ్యల విషయంలో కేసీఆర్‌దే తప్పు అని చెప్పారు. కేసీఆర్ అనుచితంగా మాట్లాడినప్పుడు హీరోలాగా ఫీల్ అయ్యారని వ్యగ్యంగా మాట్లాడారు. కేసీఆర్ మాట్లాడిన భాషను ఆయనపై ఉపయోగిస్తే నానా యాగీ ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. ఇరిగేషన్ విషయంలో కేసీఆర్ తప్పులు చేశారని విమర్శించారు. ఇరిగేషన్ శాఖను నాశనం చేసింది కేసీఆరే అని విమర్శించారు. లక్ష కోట్ల రూపాయలు పెట్టి కాళేశ్వరం కట్టారని అన్నారు. ఈ ప్రాజెక్టు సరిగా కడితే ఈ సమస్య ఉండకపోయేది కదా అని నిలదీశారు. బీజేపీకి సరెండర్ అయితే తామేం చేస్తామని వెల్లడించారు. ఎస్ఎల్‌బీసీ పూర్తి చేయడానికి అడ్డుకుంది ఎవరు? అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు.

# ఆరు గ్యారెంటీలు, 45 వేల ఉద్యోగాలు ఇవ్వాల్సిందే: ఎంపీడీవోకు బిఆర్ఎస్ నాయకుల వినతి

**భీమారం (మంచిర్యాల), అర్జున్ సమాచారం, సెప్టెంబర్ 07:**

తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, మంచిర్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు, చెన్నూర్ మాజీ విప్, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆదేశాల మేరకు సోమవారం భీమారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో ఎంపీడీవోకి బిఆర్ఎస్ పార్టీ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో పాటు ఇతర హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో పాటు తులం బంగారం అందజేయాలని,.రైతులకు కావలసిన యూరియా ఎరువులను తక్షణమే సరఫరా చేయడంతో పాటు, రైతుబంధు, రైతుభీమా పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని వినతి పత్రం లో



పేర్కొన్నారు. చెన్నూర్ నియోజకవర్గంలో యువతకు ఇస్తామన్న 45,000 ఉద్యోగాలను త్వరితగతిన భర్తీ చేయాలని విద్యార్థులు, నిరుద్యోగ యువత తరఫున కోరారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు పోరాటం కొనసాగిస్తామని బిఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భీమారం మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ సమ్మయ్య, మాజీ ఎంపీటీసీ అత్కూరి రాము, మాజీ ఎంపీటీసీ జల్లంపల్లి తిరుపతి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ భూక్య రాజ్ కుమార్ నాయక్, పురుషోత్తం, ప్రణీత్ గౌడ్, దుర్గం లాజర్, కలగూర తిరుపతి, సోదరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## భీమారం మండల విశ్వబ్రాహ్మణ సంఘానికి నూతన కమిటీ:



**భీమారం(మంచిర్యాల), అర్జున్ సమాచారం, సెప్టెంబర్ 07:**

అధ్యక్షుడిగా పూసల రమేష్ చారి, ప్రధాన కార్యదర్శిగా పూసల రాజేష్ చారి ఏకగ్రీవ ఎన్నికఅఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు నౌండ్ల సంతోష్ చారి గారి నాయకత్వంలో భీమారం మండల విశ్వబ్రాహ్మణ సంఘం నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా పూసల రమేష్ చారి (దాంపూర్), ప్రధాన కార్యదర్శిగా పూసల రాజేష్ చారి (భీమారం) లను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు నౌండ్ల సంతోష్ చారి మాట్లాడుతూ, నూతన కమిటీ సభ్యులు విశ్వబ్రాహ్మణ కుల సంఘం అభివృద్ధి, కులవృత్తుల పరిరక్షణ, సంఘం ఐక్యత కోసం సమష్టిగా కృషి చేయాలని సూచించారు. విశ్వబ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి అందరినీ కలుపుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మండలంలోని పలువురు మేధావులు, సంఘ పెద్దలు ఈ సమావేశానికి హాజరై నూతన కమిటీకి తమ సహకారం అందించడం అభినందనీయమని, నూతన కమిటీ తన పనితీరుతో సంఘానికి మరింత బలోపేతం చేకూర్చేలా పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రంగు నరేందర్ చారి, పూసల రుద్ర శర్మ, చెన్నోజు మనోహర్, తంగళ్లపెల్లి రమేష్, నూతి మధు శర్మ, నూతి రాంచందర్, నూతి శంకరయ్య, నాంపెల్లి రమేష్, తంగళ్లపెల్లి జనార్దన్, గనముక్కుల చందు, మేరడికొండ సమ్మయ్య, పాలిక రమేష్, తంగళ్లపెల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నెల 1,000 ప్యాకెట్ల రక్తం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి

### -మంచిర్యాల జిల్లా కలెక్టర్‌కు థలసేమియా వెల్ఫేర్ సొసైటీ వినతి.

**అర్జున్ సమాచారం. సెప్టెంబర్ 07. (స్టాఫ్ రిపోర్టర్) మంచిర్యాల జిల్లా.**

మంచిర్యాల, సెప్టెంబర్ 7: మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలో రక్త నిల్వల కొరతను నివారించి, ప్రతి నెల అవసరమైన రక్తం అందుబాటులో ఉండేలా సమగ్ర రక్తదాన ప్రణాళిక రూపొందించాలని కోరుతూ థలసేమియా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ చంద్రయ్య గారికి వినతిపత్రం అందజేశారు. మంచిర్యాల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంకులో రక్త నిల్వల కొరత తీవ్రంగా ఉందని, దీనివల్ల నిరంతరం రక్త మార్పిడి అవసరమయ్యే థలసేమియా, సికిల్ సెల్ చిన్నారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రతినిధులు తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ ద్వారా మంచిర్యాల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (++ఎ)లో చికిత్స పొందుతున్న అవసరమైన



రోగులకు ఉచితంగా రక్తాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. గర్భిణీలు, కిడ్నీ డయాలసిస్ రోగులు, రక్తహీనతతో బాధపడుతున్న వారు, అత్యవసర శస్త్రచికిత్సలు అవసరమైన రోగులు, రోడ్డు ప్రమాద బాధితులు తదితరులకు రక్తం అత్యవసరంగా అవసరమవుతుందని వివరించారు. ఈ నేపథ్యంలో జిల్లాలో ప్రతి నెల కనీసం 1,000 మంది రక్తదానం చేసే విధంగా "వన్ ఇయర్ బ్లడ్ డొనేషన్ క్యాలెండర్" రూపొందించాలని కోరారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలు, రెవెన్యూ శాఖ, పోలీస్ శాఖ, సింగరేణి, విద్యాశాఖ, ఆబ్కారీ శాఖ, అటవీ శాఖ, మెడికల్ కాలేజీ, కళాశాల విద్యార్థులు, విద్యాసంస్థల యాజమాన్యాలు తదితర శాఖలు, సంస్థలతో సమన్వయం చేసి నెలవారీ రక్తదాన శిబిరాలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి, ముందుగానే నెలవారీ రక్తదాన శిబిరాల తేదీలను నిర్ణయిస్తే రక్త నిల్వల కొరతను నివారించవచ్చని సొసైటీ ప్రతినిధులు సూచించారు. వినతిపత్రంపై జాయింట్ కలెక్టర్ చంద్రయ్య గారు సానుకూలంగా స్పందిస్తూ, సంబంధిత శాఖల అధికారులకు లేఖలు రాసి రక్తదాన శిబిరాల నిర్వహణకు చర్యలు తీసుకుంటామని, వన్ ఇయర్ బ్లడ్ డొనేషన్ క్యాలెండర్ రూపొందించేందుకు కృషి చేస్తామని, అవసరమైన ప్రతి రోగికి రక్తం అందుబాటులో ఉండేలా సమన్వయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో థలసేమియా వెల్ఫేర్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు చుంచు శంకర్ వర్మ, ఆర్గనైజింగ్ సెక్రటరీ బొజ్జా వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## 60 ఏళ్ల సేవకు ఆత్మీయ వీడ్కోలు..సభ్యురాలికి ఘన సన్మానం



**అర్జున్ సమాచారం. సెప్టెంబర్ 07. (స్టాఫ్ రిపోర్టర్) మంచిర్యాల జిల్లా.**

జైపూర్ మండలం, దుబ్బపల్లి: జైపూర్ మండల మహాలక్ష్మి మండల సమైక్య పరిధిలోని జీవనజ్యోతి గ్రామ సంఘంలో ఉన్న శ్రీలక్ష్మి స్వయం సహాయక సంఘం సభ్యురాలు పెగరా పోసు 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సంఘం నుంచి విరమణ పొందారు. ఈ సందర్భంగా శ్రీలక్ష్మి స్వయం సహాయక సంఘం ఆధ్వర్యంలో ఆమెకు ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. సంఘంలో సభ్యురాలిగా ఆమె చెల్లించిన పొదుపు మొత్తం రూ.20,166, రుణంపై వచ్చిన వడ్డీ రూ.3,955 కలిపి మొత్తం రూ.24,121ను సంఘం తరఫున ఆమెకు అందజేశారు. అనంతరం శ్రీలక్ష్మి స్వయం సహాయక సంఘం సభ్యులందరూ కలిసి పెగరా పోసును శాలువాతో ఘనంగా సన్మానించి, గౌరవంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా సభ్యులు ఆమెతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఎన్నో సంవత్సరాలుగా సంఘంలో సభ్యురాలిగా కొనసాగుతూ సంఘ కార్యక్రమాల్లో చురుకుగా భాగస్వామ్యమైన పెగరా పోసు సేవలను సభ్యులు కొనియాడారు. 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సంఘం నుంచి విరమణ పొందుతున్న ఆమెకు సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

## బోనస్ కోసం రైతులు సెప్టెంబర్ 10లోపు దరఖాస్తు చేసుకోవాలి

**ఏడు రకాల వరి రకాలకు దరఖాస్తుల పరిశీలన**

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, సెప్టెంబర్ 07:**



బుధవారం పేట గ్రామంలో ఏడు రకాల వరి రకాలకు సంబంధించి రైతులు సమర్పిస్తున్న దరఖాస్తుల విధానాన్ని మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు బోనస్ పొందాలంటే విత్తనాలను డీలర్ వద్ద కొనుగోలు చేసినట్లయితే సంబంధిత వివరాలతో, సొంత విత్తనం వినియోగించిన రైతులు వ్యవసాయ విస్తరణ అధికారికి సెప్టెంబర్ 10లోపు దరఖాస్తు సమర్పించాలని తెలిపారు. అదేవిధంగా స్వచ్ఛంద కార్యకర్తలతో నిర్వహిస్తున్న పంట నమోదు సర్వేలో ప్రతి రైతు తప్పనిసరిగా తన పంట వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ కన్నూరి రమేష్, వ్యవసాయ విస్తరణ అధికారి రమేష్, రైతులు పాల్గొన్నారు.

## ఫాక్స్‌కాన్‌లో మంథని మారుమూల గ్రామాల యువతకు ఉద్యోగాలు

**మంత్రి శ్రీధర్‌బాబు చేతుల మీదుగా నియామక పత్రాల అందజేత**

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, సెప్టెంబర్ 07:**

మంథని నియోజకవర్గంలోని మారుమూల గ్రామాలకు చెందిన యువత ప్రముఖ బహుళజాతి సంస్థ ఫాక్స్‌కాన్‌లో ఉద్యోగాలు సాధించారు. ముత్తారం, రామగిరి, కాటారం, పలిమెల, మహాదేవపూర్, మహముత్తారం, కమాన్‌పూర్, మంథని మండలాలకు చెందిన విద్యార్థులకు అవసరమైన శిక్షణ



అందించడంతో వారు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు స్వయంగా ఉద్యోగ నియామక పత్రాలను వారికి అందజేశారు. ఉద్యోగాలు సాధించిన వారిలో పేద కుటుంబాలకు చెందిన యువత, ఆడబిడ్డలు ఉండటంతో వారి కుటుంబాల్లో ఆనందం నెలకొంది. గ్రామీణ ప్రాంతాల యువతకు నైపుణ్య శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగానే ఈ నియామకాలు జరిగాయని నిర్వాహకులు తెలిపారు. ఉద్యోగాలు సాధించిన యువత మంత్రి శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు స్వయం ఉపాధి, నూతన ఆలోచనలను ప్రోత్సహించే దిశగా మంథనిలో టాస్క్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే 'స్టార్ట్ డ్రీమ్ ఎరైజ్' కార్యక్రమం ద్వారా యువతలో సృజనాత్మక ఆలోచనలను ప్రోత్సహించేందుకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల యువతకు శిక్షణ, ఉపాధి అవకాశాలు అందుబాటులోకి రావడం వారి ఆర్థిక స్వావలంబనకు దోహదపడుతుందని తెలిపారు.

## రాష్ట్ర శాసనసభ సెంట్రల్ హాల్‌కు దుద్దిళ్ల శ్రీపాదరావు పేరు

**మాజీ స్పీకర్ సేవలకు గౌరవంగా నామకరణం**

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, సెప్టెంబర్ 07:**



రాష్ట్ర శాసనసభలో నూతనంగా ఏర్పాటు చేసిన సెంట్రల్ హాల్‌కు మాజీ శాసనసభ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు పేరు పెట్టారు. ఇకపై సెంట్రల్ హాల్‌ను "దుద్దిళ్ల శ్రీపాదరావు సెంట్రల్ హాల్"గా పిలవనున్నారు. ఈ సందర్భంగా సెంట్రల్ హాల్‌కు దుద్దిళ్ల శ్రీపాదరావు పేరు పెట్టిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, రాష్ట్ర మంత్రివర్గ సభ్యులకు, శాసనసభ స్పీకర్‌కు, శాసనమండలి చైర్మన్‌కు, రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఇందిరమ్మ పాలనంటే మళ్లీ ఎమర్జెన్సీ రోజులను తలపించే చీకటి పాలనే

### వేయి రోజుల పాలనపై నిలదీస్తారనే భయంతో ప్రతిపక్షాలను అడ్డుకుంటున్నారు: పుట్ట మధూకర్

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, సెప్టెంబర్ 07:
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇందిరమ్మ పాలన అందిస్తామని చెప్పి, ప్రస్తుతం 1970ల ఎమర్జెన్సీ రోజులను తలపించేలా పాలన సాగిస్తున్నారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వేయి రోజుల పాలనపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నల్ల దుస్తులతో అసెంబ్లీకి వెళ్తుంటే అడ్డుకుని అరెస్ట్ చేయడం, మహిళా నాయకులు సునీత లక్ష్మారెడ్డి, సబితా ఇంద్రారెడ్డిల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరును నిరసిస్తూ మంథని పాత పెట్రోల్ బంక్ సమీపంలోని పెద్దపల్లి--కాటారం ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్ట మధూకర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల గొంతుకగా నిలిచిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రభుత్వ వేయి రోజుల పాలనపై అసెంబ్లీలో నిలదీస్తారనే భయంతోనే వారిని అడ్డుకున్నారని అన్నారు. మహిళలని కూడా చూడకుండా పోలీసులు చిత్రహింసలకు గురిచేయడం సిగ్గుచేటని విమర్శించారు. పోలీసులను అడ్డుపెట్టుకుని ఎన్ని ఇబ్బందులు పెట్టినా బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన పోరాటం



కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. వేయి రోజుల పాలనలో వేల కోట్ల రూపాయలు సంపాదించుకోవడంపై దృష్టి పెట్టారే తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని ఆరోపించారు. ఇందిరమ్మ పాలన అంటే ఇంత దౌర్భాగ్యమైన పాలనా అని పెద్దలు అంటున్నారని, ఆనాటి ఎమర్జెన్సీ చీకటి రోజులను మళ్లీ చూస్తున్నామని సీనియర్లు చెబుతున్నారని అన్నారు. ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో, 420 హామీలను ఐదేళ్లలో అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలుపై దృష్టి పెట్టకుండా ప్రతిపక్షాలపై కుట్రలు, డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతోందని విమర్శించారు. పోలీసులు, డబ్బు సంచులను ఉపయోగించుకుని తిరిగి అధికారంలోకి రావాలని చూస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఏ విధంగా ఉందో అర్థమైందని, ఇక వారి ఆటలు సాగవని అన్నారు. ఇతర ప్రభుత్వాలు కొత్త పథకాలు, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడానికి ప్రయత్నించాయని, కాంగ్రెస్ నాయకులు మాత్రం ఢిల్లీకి కప్పం కట్టేందుకు పోటీ పడుతున్నారని ఎద్దేవా చేశారు. మంథని ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా మాట్లాడేందుకు ప్రజలు భయపడుతున్నారని, సమాజం కోసం ప్రశ్నించే వారిపై కేసులు పెడుతున్నారని పుట్ట మధూకర్ ఆరోపించారు. మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ అలుపెరుగని పోరాటం చేస్తుందని అన్నారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అసెంబ్లీకి రానీయకుండా అడ్డుకున్నా గడపగడపకు, ఇంటింటికీ వెళ్లి ప్రజలను చైతన్యపరుస్తామని తెలిపారు. రాబోయే రెండేళ్లలో ప్రజలను చైతన్యపరిచి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తామని, ఇప్పటికైనా మంథని ఎమ్మెల్యే, ముఖ్యమంత్రి కళ్లు తెరిచి ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని పుట్ట మధూకర్ సూచించారు.



PRGI NO: TGTEL/25/A5314
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక
ఎడిటర్ : లింగం రాజయ్య
బ్యూరో చీఫ్ : గిరవెన రాకేష్

# ?సింగరేణిలో 'మారుపేర్ల' సమస్య పరిష్కారానికి మానవీయ కోణంలో ప్రభుత్వం పరిశీలిస్తుంది: శాసనమండలిలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

హైదరాబాద్ అర్జున్ సమాచారం ప్రతినిధి సెప్టెంబర్ 7.

?సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (రాజజా)లో సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న 'మారుపేర్ల' సమస్యను మానవీయ కోణంలో పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలంగాణ శాసనమండలిలో స్పష్టం చేశారు. ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం ఇప్పటికే ఒక కమిటీని ఏర్పాటు చేసిందని, ఆ కమిటీ ఇచ్చే సిఫార్సుల ఆధారంగా స్పష్టమైన నిర్ణయం తీసుకుంటామని ఆయన వెల్లడించారు.?శాసనమండలి సమావేశాల్లో ఈ అంశంపై ఆయన మాట్లాడుతూ, ఇది ఇటీవల ఉత్పన్నమైన సమస్య కాదని, 1990వ దశకంలో అనగా 1997 నుంచే సింగరేణిలో కొనసాగుతున్న పాత (లెగసీ) సమస్య అని వివరించారు. అధికారిక రిజిస్టర్‌లో ఒకరి పేరు ఉంటే, వారి స్థానంలో మరొకరు వచ్చి విధుల్లో పనిచేస్తున్న పరిస్థితులు ఉండేవి. చట్టప్రకారం ఒకరి పేరు మీద మరొకరు ఉద్యోగం చేయడం తీవ్రమైన నేరపూరితమైన అంశమైనప్పటికీ, కార్మికుల పరిస్థితిని అర్థం చేసుకొని సింగరేణి యాజమాన్యం గతంలో మానవీయ కోణంలో పరిష్కరించేందుకు ప్రయత్నించిందని గుర్తుచేశారు. అయితే, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారంటూ ఆ సమయంలో 45 మంది అధికారులతో పాటు సంబంధిత వ్యక్తులపైనా చట్టబద్ధమైన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.?సింగరేణిలో ప్రస్తుతం దాదాపు 90 వేల మంది ఉద్యోగులు పనిచేస్తుండగా, ఈ మారుపేర్ల సమస్యను ఎదుర్కొంటున్న వారి సంఖ్య కేవలం 128 మాత్రమేనని భట్టి విక్రమార్క తెలిపారు. ఇది భారీ సంఖ్యలో ఉన్న పెద్ద సమస్య కాకపోయినప్పటికీ, చట్టపరమైన చిక్కులు ఉన్నందున అధికారులు ఈ సమస్యను పరిష్కరించేందుకు భయపడుతున్నారని చెప్పారు. ఒకవైపు నిబంధనల ప్రకారం భవిష్యత్తులో చర్యలు ఉంటాయనే అధికారుల భయం, మరోవైపు ఈ సమస్యను పరిష్కరించాలని స్థానిక ప్రజాప్రతినిధుల నుంచి వస్తున్న ఒత్తిడిని ప్రభుత్వం క్షుణ్ణంగా పరిశీలించిందని తెలిపారు. కార్మికులు చాలా ఏళ్లుగా అక్కడ పనిచేస్తున్నందున, ఏ ఒక్క అధికారిపైనా భారం పడకుండా కమిటీ ద్వారా మానవీయ కోణంలో సమగ్రంగా పరిశీలించాలని నిర్ణయించినట్లు డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. ఇప్పటికే నియమించిన కమిటీ నుంచి నివేదిక రాగానే సదరు 128 మంది మారుపేర్ల సమస్యకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందన్నారు.

## సంపాదకీయం...

# 'జలసంధి' ఎవరి బందీ కారాదు

అమెరికా ఇరాన్ మధ్య ఘర్షణలు మళ్లీ పెరుగుతున్నాయి. హర్మూజ్ జలసంధి ద్వారా నౌకా రవాణాకు భద్రత లభించడం లేదు. ఎప్పుడు ఏ నౌకపై దాడులు జరుగుతాయో చెప్పలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో హర్మూజ్ జలసంధిని పూర్తిగా తమ అధీనంలోకి తీసుకురావడానికి ట్రంప్ ప్రభుత్వం విశ్వప్రయత్నం చేస్తోంది. హర్మూజ్ జలసంధిలోని మందుపాతరలను పూర్తిగా తొలగించామని ప్రకటించింది. మంగళవారం దక్షిణ ఇరాన్‌లోని తీర ప్రాంతాలతోపాటు హర్మూజ్ వెంబడి లక్షాలపై అమెరికా దాడులు చేసింది. హర్మూజ్ జలసంధి దాదాపుగా తమ నియంత్రణ లోకి వచ్చిందని, దాని పేరును ట్రంప్ జలసంధిగా మారుస్తున్నామని ట్రంప్ ప్రకటించడం విశేషం. ఇంతవరకు ఇరాన్ సైనిక స్థావరాలపైనే భారీగా దాడులు చేసే ట్రంప్ ప్రభుత్వం ఇప్పుడు హర్మూజ్ జలసంధినే ప్రధాన టార్గెట్‌గా చేసుకుని దాడులు చేయడం ప్రారంభించింది. వాణిజ్య నౌకలకు ఎలాంటి ముప్పు రాకుండా రక్షణ కల్పించడానికి ముందుకు వస్తోంది. ఒకే రోజులో సుమారు 18మిలియన్ బ్యారెళ్ల చమురును తరలిస్తున్న 40 వాణిజ్య నౌకలకు అమెరికా సైన్యం రక్షణ కల్పించి హర్మూజ్ జలసంధినుంచి సురక్షితంగా తరలించడం ప్రత్యేకించి చెప్పుకోతగ్గది. ఇలాంటి అవాంతరాలు లేకుండా తమ ఇంధన నిల్వలను, ఇతర ముఖ్యమైన అవసరాలను సురక్షితంగా రవాణా చేసుకునేందుకు ప్రపంచ దేశాలు ప్రత్యామ్నాయ ఇంధన రవాణా మార్గాలను అభివృద్ధి చేసుకునే దిశగా ముందుకు సాగుతున్నాయి. భవిష్యత్తులో హర్మూజ్ జలసంధి అవసరం తగ్గి, దానిపై ఇరాన్ నియంత్రణ లేదా ప్రభావం తగ్గే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం ఇరాన్‌కు హర్మూజ్ జలసంధి అత్యంత శక్తివంతమైన వ్యూహాత్మక ఆయుధంగా కొనసాగుతోంది. అందుకనే భారత్ వంటి తటస్థ దేశాల నౌకలను కూడా ఇరాన్ లక్షంగా చేసుకుంటోంది. అడకత్తెరలో భారత్ అయితే ఏదైనా ఒత్తిడి, లేదా ఆధిపత్యాన్ని పదేపదే ఉపయోగిస్తే , దానికి ప్రత్యామ్నాయ మార్గాలను ప్రజలు లేదా దేశాలు వెతకడం ప్రారంభిస్తారు. అందువల్ల హర్మూజ్ జలసంధిపై ఆధారపడటాన్ని తగ్గించుకోవడానికి దేశాలు ఇప్పటికే ప్రత్యామ్నాయ మార్గాలను రూపొందిస్తున్నాయంటే ఆశ్చర్యపడవలసిందేమీ లేదు. ఇంకో రెండు సంవత్సరాల్లో హర్మూజ్ జలసంధి ఒక 'పనికి రాని జలమార్గం'గా మారవచ్చని అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ వ్యాఖ్యానించడం పూర్తిగా తప్పు కాకపోవచ్చు. యుఎఇ ఇప్పటికే మరో చమురు పైపు లైన్ నిర్మిస్తోంది. అది పూర్తయితే అబుదాబి నుంచి వచ్చే దాదాపు మొత్తం చమురంతా హర్మూజ్ జలసంధి మీదుగా కాకుండా ఫుజైరా పోర్టు ద్వారా బయటకు తరలించే అవకాశం కలుగుతుంది. అలాగే సౌదీ అరేబియా తన ఈస్ట్ వెస్ట్ పైపు లైన్ మార్గాన్ని విస్తరిస్తోంది. దీని ద్వారా సౌదీ చమురును హర్మూజ్ జలసంధి మీదుగా కాకుండా ఎర్ర సముద్ర తీరం లోని రేవులద్వారా ఎగుమతి చేయవచ్చు. ఇరాక్, జోర్డాన్ కూడా తమ పాత ప్రణాళికలను మళ్లీ ప్రారంభించాయి. అరబ్బంటకాలు ప్రయత్నించండి మరిన్ని కనుగొనండి సముద్ర శాస్త్రాన్ని అన్వేషించండి సెక్యూరిటీ సేవలు ఎంచుకోండి ప్రపంచ పటాలు పరిశీలించండి అకాబా పోర్టుకు తరలించే పైప్‌లైన్‌ను నిర్మించాలని భావిస్తున్నాయి. అంతేకాకుండా బాగ్దాద్ మీదుగా మధ్యధరా సముద్రం వరకు వెళ్లే పాత చమురు పైప్‌లైన్‌ను మరమ్మతు చేస్తోంది.

# కోటి ఓట్లు తొలగించేందుకు కుట్ర

హైదరాబాద్, సెప్టెంబర్ 7అర్జున్ సమాచారం ప్రతినిధి.

తెలంగాణలో కోటి ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఓటర్ల జాబితా సవరణ (సర్) ప్రక్రియపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యతిరేక ఓటర్లను గుర్తించేందుకు బీజేపీ ప్రత్యేక ఏజెన్సీలను ఏర్పాటు చేసిందని విమర్శించారు. 2009 నుంచి ఓటింగ్ సరళిని పరిశీలించి బీజేపీకి వ్యతిరేకంగా ఉన్నవారి ఓట్లు తొలగిస్తున్నారని ఆరోపించారు.రవీంద్రభారతిలో నేడు రైతు నేత సారంపల్లి మల్లారెడ్డి సంస్మరణ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. నరేంద్ర మోదీ విధానాలకు వ్యతిరేకంగా వ్యవస్థ మొత్తం సిద్ధమవుతోందని అన్నారు. అందుకే ఎస్ఐఆర్ పేరుతో కొత్త కుట్రలకు తెరలేపారని ఆరోపించారు. తెలంగాణలో కోటి ఓట్లు తొలగిస్తున్నా బీఆర్ఎస్ స్పందించడం లేదని మండిపడ్డారు.తన నియోజకవర్గం కొడంగల్‌లో వలస వెళ్లిన వేలాది మంది పేదల ఓట్లను తొలగిస్తున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. కొడంగల్‌లో 81 వేల ఓట్లను అనామలీస్ జాబితాలో చేర్చారని తెలిపారు. ప్రస్తుత ఓట్లతోనే 2029లో మోదీ ఓటమికి పునాది పడుతుందని అన్నారు.బీజేపీ



వ్యతిరేక ఓట్లు అంటే మైనార్టీలవే అనుకోవద్దని సీఎం చెప్పారు. పేదలు, గిరిజనుల ఓట్లను తొలగించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. జాతీయ స్థాయిలో లౌకిక శక్తులు ఏకమై మోదీకి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.రైతుల కోసం జీవితాన్ని అంకితం చేసిన సారంపల్లి మల్లారెడ్డి మరణం రైతాంగానికి తీరని లోటని సీఎం అన్నారు. రైతు సమస్యలపై అవగాహన ఉన్న నాయకత్వం క్రమంగా తగ్గుతోందని పేర్కొన్నారు. కౌలు రైతులు, గిట్టుబాటు ధరలు సహా అనేక రైతు సమస్యలపై సారంపల్లికి అపారమైన అవగాహన ఉందని కొనియాడారు.కమ్యూనిస్టు ఉద్యమాల పోరాటాల వల్లే కాంగ్రెస్ పలు చట్టాలు తీసుకొచ్చిందని రేవంత్ రెడ్డి అన్నారు. కార్మికులు, పేదల సమస్యలపై కమ్యూనిస్టులు చేసిన పోరాటాలు తమ ప్రభుత్వ ఏర్పాటుకు ప్రత్యక్షంగా, పరోక్షంగా దోహదపడ్డాయని చెప్పారు.


అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక

## ఆట



# అంతర్జాతీయ క్రికెట్ స్మృతి మంధాన రికార్డులు

భారత మహిళల క్రికెట్ స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన .. ఆసియాకప్ 2026లో సెంచరీతో అంతర్జాతీయ క్రికెట్‌లో రికార్డుల బూజు దులిపేసింది. ఎన్నో ఏళ్లుగా చెక్కుచెదరకుండా ఉన్న రికార్డులను ఆమె తన ఒక్క ఇన్నింగ్స్‌తో బ్రేక్ చేసింది. దుబాయ్ వేదికగా హాంకాంగ్‌తో జరిగిన మహిళల ఆసియా కప్ 2026 మ్యాచ్‌లో 124 పరుగులు చేసింది మంధాన. దీంతో భారత మాజీ సారథి మిథాలీ రాజ్ పేరిట ఉన్న అత్యధిక పరుగుల రికార్డును అధిగమించింది. మిథాలీ అంతర్జాతీయ క్రికెట్‌లో సాధించిన 10,868 పరుగుల మైలురాయిని దాటి, ప్రస్తుతం 10,880 పరుగులతో ప్రపంచంలోనే అత్యధిక పరుగులు చేసిన మహిళా క్రికెటర్‌గా అగ్రస్థానంలో నిలిచింది.కేవలం పరుగుల రికార్డే కాకుండా, అంతర్జాతీయ మహిళల క్రికెట్‌లో అత్యధిక సెంచరీల రికార్డును కూడా స్మృతి మంధాన తన ఖాతాలో వేసుకుంది. హాంకాంగ్‌తో సెంచరీతో తన శతకాల సంఖ్యను మంధాన 18కి పెంచుకుంది. ఈ క్రమంలోనే ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ మెగ్ లాన్నింగ్ (17 సెంచరీలు)ను అధిగమించి అగ్రస్థానంలో నిలిచింది. మహిళల క్రికెట్‌లో పదివేల పరుగుల క్లబ్‌లో ఉన్న సూజీ బేట్స్, చార్లెట్ ఎడ్వర్డ్స్, స్టెఫానీ టైలర్ వంటి క్రికెటర్ల సరసన నిలిచిన మంధాన, అత్యంత వేగంగా ఈ ఘనత సాధించి భారత్ గర్వపడేలా చేసింది. అంతేకాకుండా మహిళల టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో 4 వేర్వేరు క్యాలెండర్ సంవత్సరాలలో 500కు పైగా పరుగులు సాధించిన తొలి క్రికెటర్‌గా మంధాన నిలిచింది. 2026కు ముందు, ఆమె 2018, 2022, 2024 సంవత్సరాలలో ఈ మైలురాయిని అధిగమించింది.



# మంధానకు ఇంకెప్పుడు కెప్టెన్సీ ఇస్తారు?:

మహిళల ఆసియా కప్‌లో హాంకాంగ్‌పై 124 పరుగులతో చెలరేగి అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా స్మృతి మంధాన నిలిచింది. ఈ రికార్డుల పర్వం వేళ భారత మహిళల క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ డయానా ఎడుల్జీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వైస్ కెప్టెన్‌గా ఉన్న 30 ఏళ్ల స్మృతి మంధానను తక్షణమే టెస్టులు, వన్డేలు, టీ20లు అనే తేడా లేకుండా మూడు ఫార్మాట్లలోనూ భారత జట్టుకు పూర్తిస్థాయి కెప్టెన్‌గా ప్రకటించాలని అమితా శర్మ నేతృత్వంలోని జాతీయ ఎంపిక కమిటీని కోరారు. ప్రస్తుత సారథి హర్మన్‌ప్రీత్ కౌర్‌ను జట్టు నుంచి తొలగించాలని తాను అనడం లేదని, కానీ ఆమె వయసు ఇప్పటికే 37 ఏళ్లకు చేరిందని డయానా గుర్తు చేశారు. హర్మన్ నుంచి కెప్టెన్సీ ఒత్తిడిని తొలగిస్తే ఆమె స్వేచ్ఛగా బ్యాటింగ్ చేసి మిడిల్ ఆర్డర్‌లో పరుగులు సాధించగలదని అభిప్రాయపడ్డారు. "మనం ప్రతిసారీ ఓపెనర్లపైనే ఆధారపడలేం కదా. మిడిల్ ఆర్డర్‌లో హర్మన్ ఫామ్ జట్టు విజయాలకు ఎంతో ముఖ్యం. అందుకే స్మృతికి కెప్టెన్సీ ఇచ్చి, హర్మన్‌ను సీనియర్ ప్లేయర్‌గా కొనసాగించాలి" అని డయానా విశ్లేషించారు. ప్రస్తుతం స్మృతి మంధాన మంచి ఫామ్‌తో పాటు పూర్తి ఆత్మవిశ్వాసంతో ఉందని, నాయకత్వ బాధ్యతలు చేపట్టడానికి ఇది సరైన సమయమని డయానా పేర్కొన్నారు. స్మృతి సుదీర్ఘకాలం కెప్టెన్‌గా ఉండే అవకాశం ఉంటుందని, ఆమెకు డిప్యూటీగా జెమీమా రోడ్రిగ్స్ లేదా షఫాలీ వర్మలను వైస్ కెప్టెన్లుగా నియమించి భవిష్యత్ సారథులుగా తీర్చిదిద్దవచ్చని సూచించారు. కనీసం పరిమిత ఓవర్ల క్రికెట్‌లోనైనా స్మృతికి కెప్టెన్సీ ఇచ్చి, టెస్టుల్లో హర్మన్‌ను కొనసాగించినా పర్లేదని ఆమె అభిప్రాయపడ్డారు. కాగా, కెప్టెన్సీకి తాను సిద్ధంగానే ఉన్నానని స్మృతి ఇప్పటికే ప్రకటించడం గమనార్హం. మరోవైపు మిథాలీ రాజ్ ఆల్‌టైమ్ పరుగుల రికార్డును మంధాన అధిగమించడంపై మిథాలీ కూడా సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "ఒక సాధారణ క్రీడాకారిణిగా కెరీర్ ప్రారంభించి అత్యుత్తమ బ్యాటర్లలో ఒకరిగా స్మృతి ఎదిగిన తీరును చూశా. నా రికార్డును దాటి అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు సాధించిన మహిళా క్రికెటర్‌గా ఆమె నిలవడం సంతోషంగా ఉంది" అని మిథాలీ పోస్ట్ చేశారు.

# మహిళల ఆసియాకప్‌లో భారత్ జోరు..

మహిళల ఆసియాకప్ 2026లో భారత్ వరుసగా రెండో విజయం సాధించింది. గురువారం దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరిగిన మ్యాచులో హాంకాంగ్‌ను 137 పరుగుల తేడాతో చిత్తు చేసింది. భారత ఓపెనర్ స్మృతి మంధాన రికార్డు సెంచరీతో టీమిండియా ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 193/5 రన్స్ చేసింది. అనంతరం హాంకాంగ్‌ను 56 పరుగులకు ఆలౌట్ చేసింది. దీంతో గ్రూప్-ఏలో అగ్రస్థానంలో నిలిచింది. తొలుత టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాకు ఓపెనర్లు మంధాన, షఫాలీ వర్మ (28) శుభారంభం అందించారు. వీరిద్దరూ తొలి వికెట్‌కు వేగంగా పరుగులు జోడించి జట్టుకు బలమైన పునాది వేశారు. 8 ఓవర్లలో 74 పరుగులు జోడించారు. షఫాలీ అవుటైన తర్వాత కూడా మంధాన తన దాడిని కొనసాగించింది. ఎడాపెడా ఫోర్లు, సిక్సర్లతో మంధాన స్కోరు బోర్డును పరుగులు పెట్టించింది. హాంకాంగ్ బౌలర్లను ఊచకోత కోస్తూ.. ఆమె కేవలం 64 బంతుల్లో 14 ఫోర్లు, 7 సిక్సర్లతో 124 పరుగులు చేసింది. ఆరంభంలో కాస్త నిలకడగా ఆడినా, కుదురుకున్నాక హ్యాట్రిక్ సిక్సర్లు బాది స్కోరు బోర్డును పరుగులు పెట్టించింది. మంధాన రాణించినా మిగతా బ్యాటర్లు పెద్ద స్కోర్లు చేయలేకపోయారు. ప్రతికా రావల్ (10), రిచా ఘోష్ (11), హర్మన్ ప్రీత్ కౌర్ (10) విఫలమయ్యారు. దీంతో భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 193 పరుగుల భారీ స్కోరు సాధించింది. 194 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన హాంకాంగ్ జట్టుకు భారత బౌలర్లు చుక్కలు చూపించారు. నందిని శర్మ ఆరంభంలోనే వికెట్ తీసి హాంకాంగ్ పతనాన్ని ప్రారంభించింది. ఆ తర్వాత స్పిన్ ఆల్‌రౌండర్ దీప్తి శర్మ, ప్రేమా రావత్, శ్రీ చరణిలు వరుస వికెట్లతో విరుచుకుపడటంతో హాంకాంగ్ కోలుకోలేకపోయింది. కేవలం 36 పరుగులకే 4 వికెట్లు కోల్పోయిన ఆ జట్టు, చివరి ఆరు వికెట్లను కేవలం 18 బంతుల వ్యవధిలోనే కోల్పోయి 16.2 ఓవరలలో 56 పరుగులకే ఆలౌటైంది. భారత్ 137 పరుగుల తేడాతో విజయాన్ని నమోదు చేసింది. భారత బౌలర్లలో దీప్తి శర్మ అత్యుత్తమంగా రాణించి కేవలం 9 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టింది. ఆమెకు తోడుగా నందిని శర్మ (2/6), ప్రేమా రావత్ (2/12), శ్రీ చరణి (2/16) తలో రెండు వికెట్లు తీసి హాంకాంగ్ పతనాన్ని శాసించారు. ఈ విజయంతో భారత జట్టు గ్రూప్-ఏలో అగ్రస్థానాన్ని పదిలం చేసుకుంది. ఈ టోర్నీలో తమ తదుపరి మ్యాచులో భారత్.. సెప్టెంబర్ 5న పాకిస్థాన్‌తో తలపడనుంది.

Printed, Published and Owned by LINGAM RAJAIAH, and Printed at Vijaya Lakshmi Printing Press , H.No.12-180, Gouthaminagar,Mancheria, Mancherial Telangana-504208, and Published at H.No.12-180, Gouthaminagar,Mancheria,Mancherial Telangana-504208. Editor: LINGAM RAJAIAH. PRGI. No. TGTEL/25/A5314, lingamrajaiahmncl@gmail.com,8121319896.

# తీవ్ర కలకలం రేపిన గుంటూరు బాలిక కిడ్నాప్ కేసు

**అమరావతి,**

గుంటూరు బాలిక కిడ్నాప్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడైన షేక్ జాన్ సైదాను పోలీసులు హర్యానాలో అరెస్ట్ చేశారు. మూడు నెలలుగా బాలిక ఆచూకీ లభించకపోవడంపై హైకోర్టు తీవ్రంగా స్పందించిన నేపథ్యంలో, పోలీసులు ఈ కేసును ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని నిందితుడిని పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే, గుంటూరులోని ఓ ప్రైవేట్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 15 ఏళ్ల బాలికను షేక్ జాన్ సైదా (రబ్బానీ) ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయం పెంచుకుని, మాయమాటలు చెప్పి తీసుకెళ్లాడు. తన కుమార్తె అపహరణకు గురైందని, ఆమెను తమకు అప్పగించేలా పోలీసులను ఆదేశించాలని కోరుతూ బాలిక తండ్రి హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ తుహిన్ కుమార్ ధర్మాసనం ఇటీవల విచారణ చేపట్టింది. మూడు నెలలు గడిచినా బాలిక ఆచూకీ కనిపెట్టలేకపోవడం పోలీసుల వైఫల్యమేనని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. "ఇలాంటి పోలీసులు ఉండటం ప్రభుత్వానికి సిగ్గుచేటు" అంటూ ఘాటైన వ్యాఖ్యలు చేసింది. రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్‌ను పోలీస్ స్టేషన్‌లోకి రాకుండా అడ్డుకోవడంలో చూపిన శ్రద్ధ, బాలికను రక్షించడంలో ఎందుకు చూపలేకపోయారని న్యాయస్థానం పోలీసుల తీరును తప్పుబట్టింది. ఈ కేసు దర్యాప్తులో స్థానిక పోలీసులపై తమకు నమ్మకం లేదని స్పష్టం చేసిన ధర్మాసనం, బాలికను గురువారం కోర్టులో హాజరుపరచాలని నేరుగా ఏపీ డీజీపీకి ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు ఇంత తీవ్రంగా స్పందించడంతో, డీజీపీ సిట్ నియామకం జరిపారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు ముమ్మరం చేశాయి. ఈ క్రమంలోనే, సాంకేతిక ఆధారాలతో నిందితుడు జాన్ సైదా హర్యానాలో ఉన్నట్లు గుర్తించి, అక్కడికి వెళ్లి అతడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని, బాలికను గుంటూరుకు తరలించే ప్రక్రియను పోలీసులు ప్రారంభించారు.

# ఫుకెట్-ఢిల్లీ విమానంలో ప్రమాదం..

## డ్రగ్స్ తీసుకున్న పైలట్‌పై ఎయిరిండియా వేటు

**న్యూఢిల్లీ,**

విమాన ప్రయాణికుల భద్రతను ప్రమాదంలోకి నెట్టిన ఓ పైలట్‌పై ఎయిర్ ఇండియా కఠిన చర్యలు తీసుకుంది. మాదకద్రవ్యాల (సైకోయాక్టివ్ సబ్‌స్టాన్స్) పరీక్షలో పాజిటివ్‌గా తేలడంతో పైలట్-ఇన్-కమాండ్ (పీఐసీ)ని తక్షణమే ఉద్యోగం నుంచి తొలగించినట్లు శుక్రవారం ప్రకటించింది. ఫుకెట్ నుంచి ఢిల్లీ వస్తున్న విమానంలో తీవ్రమైన ఘటన చోటుచేసుకున్న అనంతరం నిర్వహించిన పరీక్షల్లో ఈ విషయం బయటపడింది. భద్రతా నిబంధనల ఉల్లంఘన విషయంలో తమది "జీరో-టాలరెన్స్" విధానమని ఎయిర్ ఇండియా ప్రతినిధి స్పష్టం చేశారు. "ఫుకెట్-ఢిల్లీ విమాన పైలట్ మాదకద్రవ్యాల పరీక్షలో పాజిటివ్‌గా తేలారు. భద్రత, ఫిట్‌నెస్ లేదా ఇతర నియంత్రణ నిబంధనల ఉల్లంఘనను ఏమాత్రం సహించబోము. ఈ కారణంగా ఆ పైలట్ సేవలను తక్షణమే రద్దు చేశాం" అని ఆయన తెలిపారు. ఈ ఘటనపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) ప్రాథమిక దర్యాప్తు నివేదికను విడుదల చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. పైలట్ డ్రగ్స్ టెస్టులో పాజిటివ్‌గా తేలడం తీవ్రమైన ఆందోళన కలిగించే అంశమని, దీనిపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) తక్షణమే చర్యలు తీసుకోవాలని ఏఏఐబీ తన నివేదికలో సిఫారసు చేసింది. వివరాల ప్రకారం, ఆగస్టు 4న 137 మంది ప్రయాణికులు, ఆరుగురు క్యాబిన్ సిబ్బంది, ఇద్దరు పైలట్లతో కలిపి మొత్తం 145 మందితో ఎయిర్ ఇండియాకు చెందిన ఎయిర్‌బస్ ఏ320 విమానం (ఏఐ-2379) ఫుకెట్ నుంచి ఢిల్లీకి బయలుదేరింది. విమానం ఒడిశా గగనతలంలో 36,000 అడుగుల ఎత్తులో ప్రయాణిస్తుండగా, దానిలోని మూడు హైడ్రాలిక్ వ్యవస్థలు ఒకేసారి విఫలమయ్యాయి. దీంతో విమానం అదుపుతప్పి ఒక్కసారిగా 372 అడుగులు పైకి వెళ్లి, ఆ తర్వాత 292 అడుగులు కిందికి వచ్చేసింది. ఈ ఘటనలో 20 మంది ప్రయాణికులు, నలుగురు సిబ్బంది గాయపడ్డారు. ఘటన అనంతరం ఢిల్లీలో ఇద్దరు పైలట్లకు వైద్య పరీక్షలు నిర్వహించారు. బ్రీత్ ఎనలైజర్ పరీక్షలో ఇద్దరికీ నెగెటివ్ రాగా, మాదకద్రవ్యాల పరీక్షలో పీఐసీకి "నాన్-నెగెటివ్" ఫలితం వచ్చింది. అనంతరం నిర్ధారణ కోసం ఇద్దరి రక్త నమూనాలను ల్యాబొరేటరీకి పంపగా, పీఐసీ డ్రగ్స్ తీసుకున్నట్లు మరోసారి నిర్ధారణ అయింది. కో-పైలట్ ఫలితాలు మాత్రం నెగెటివ్‌గా వచ్చాయి. ఈ ఘటనపై సాంకేతిక, ఇతర అంశాలపై ఏఏఐబీ పూర్తిస్థాయి దర్యాప్తు కొనసాగిస్తోంది. విమానం బయలుదేరే ముందు నిర్వహించిన తనిఖీల్లో ఎలాంటి సమస్యలు లేవని నివేదిక పేర్కొంది.

# కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు లేదు..

## తెలంగాణ మంత్రి వివేక్ వెంకటస్వామి

**హైదరాబాద్,**

కాంగ్రెస్ పార్టీలో ఎక్కడా వర్గపోరు లేదని, నాయకులంతా ఏకతాటిపై నిలిచి పార్టీ బలోపేతంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్నారని తెలంగాణ మంత్రి వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. మంచిర్యాల జిల్లా పర్యటనలో భాగంగా పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన, అనంతరం మీడియాతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ఎన్నో చారిత్రాత్మక సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజాదరణ పొందిందని వెల్లడించారు. రాష్ట్రంలో తీవ్ర చర్చనీయాంశంగా మారిన 22ఏ నిరోధిత భూముల వివాదంపై మంత్రి స్పందిస్తూ... ఈ సమస్య ముమ్మాటికీ గత బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం, అనాలోచిత నిర్ణయాల వల్లే ఉత్పన్నమైందని మండిపడ్డారు. ఆనాటి జీవోను పునఃపరిశీలించి, సవరణలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు వేగవంతం చేసిందని, ఏ ఒక్క రైతుకూ అన్యాయం జరగకుండా నిరోధిత జాబితా చిక్కులను త్వరలోనే పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ప్రతికూలంగా ఉన్నప్పటికీ, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నిబద్ధతతో నెరవేరుస్తున్నామని పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు అక్రమాలు, డిజైన్ లోపాల వల్లే మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోయిందని ఆరోపించిన మంత్రి వివేక్, ఈ వైఫల్యంపై మాజీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్ రావు ప్రజలకు బహిరంగ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నేతలు ఉనికి కోసమే ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని, గత పదేళ్ల స్వార్థ పాలనను ప్రజలు ఇంకా మరచిపోలేదని ఆయన వ్యాఖ్యానించారు.

# ఆంధ్రా పేపర్ మిల్స్‌పై ఇక ఉపేక్షించం

## మిల్స్ యాజమాన్యంపై ఏపీ ఉప ముఖ్యమంత్రి ఆగ్రహం

అమరావతి, ఆంధ్రా పేపర్ మిల్స్ యాజమాన్యంపై ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజమండ్రి వద్ద గోదావరి నది కాలుష్యం కావడానికి ఆంధ్రా పేపర్ మిల్సే ప్రధాన కారణమని ఆయన ఆరోపించారు. నదిలోకి కాలుష్యాన్ని విడిచిపెడుతూ పన్నులు మాత్రం ఎగ్గొడుతున్నారంటూ మండిపడ్డారు. 'ఆంధ్రా పేపర్ మిల్స్.. పన్నులు చెల్లించి పుష్కరకాలం దాటింది. పన్నులు చెల్లించమంటే కోర్టులకెళ్లి కాలయాపన చేస్తున్నారు. పన్నులు చెల్లించేందుకు ఇంతటి బాధ్యతారాహిత్యం ఎందుకు? తప్పు సరిదిద్దుకునే అవకాశం ఇచ్చినా స్పందించడం లేదు. నోటీసు పంపి 3 నెలల సమయం ఇచ్చినా కనీస స్పందన లేదు. ఆంధ్రా పేపర్ మిల్స్‌పై ఇక ఉపేక్షించం.. కఠిన చర్యలు తీసుకుంటాం' అని పవన్ పేర్కొన్నారు.

కాగా, రాష్ట్ర పర్యావరణ శాఖామంత్రిగా పవన్ కళ్యాణ్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత గోదావరి నది జలాల కాలుష్యంపై ప్రత్యేక దృష్టి సారించిన విషయం తెల్సిందే. దీంతో ఆయన గోదావరి నది ఒడ్డున ఉన్న పరిశ్రమల నుంచి విడుదలయ్యే వ్యర్థజలాలను స్వయంగా పరిశీలించి, ఈ వ్యవర్థాలో గోదావరి జల్లాల్లో విడుదలకాకుండా తగిన చర్యలు తీసుకునేలా ఆయా కంపెనీల యాజమాన్యానికి సమయం ఇచ్చారు. అయినప్పటికీ ఆంధ్రా పేపర్ మిల్స్ వంటి పలు యాజమాన్యాలు ప్రభుత్వ ఆదేశాలను ధిక్కరించి కోర్టులను ఆశ్రయించి కాలయాపన చేస్తున్నాయి.

# సురేఖను తెలంగాణ భవన్ గేటు కూడా తాకనివ్వం

## రాజగోపాల్‌రెడ్డిని కూడా బీఆర్ఎస్‌లోకి తీసుకోం

## మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్,**

మంత్రివర్గం నుంచి కొండా సురేఖను బర్తరఫ్ చేయడంతో తెలంగాణ రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. ఆమె బీఆర్ఎస్ లో చేరుతారని ఓవైపు, బీజేపీలో చేరుతారని మరోవైపు పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. సురేఖ కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరవచ్చనే ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. కొండా సురేఖను బీఆర్ఎస్‌లోకి రానిచ్చే ప్రసక్తే లేదని, ఆమెను ఆఖరికి తెలంగాణ భవన్ గేటును కూడా తాకనివ్వబోమని తేల్చిచెప్పారు. పార్టీని వీడి అధికార కాంగ్రెస్‌లోకి వెళ్లిన నేతలను తిరిగి చేర్చుకోబోమని.. వారిలో ఒకరిద్దరికి తప్ప మిగతా ఎవరికీ గులాబీ తలుపులు తెరిచేది లేదని స్పష్టం చేశారు. అదే సమయంలో, కాంగ్రెస్ నుంచి ఇప్పటికే ఇద్దరు ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌లోకి రావడానికి సిద్ధంగా ఉన్నారంటూ ఆయన సరికొత్త బాంబు పేల్చారు. ఇదే క్రమంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిపై కూడా జగదీశ్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాజగోపాల్ రెడ్డి దరఖాస్తు చేసుకున్నా ఆయనను బీఆర్ఎస్‌లోకి తీసుకోమని చెప్పారు. ఒకవేళ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆయనకు మంత్రి పదవి కట్టబెడితే అది పూర్తిగా డబ్బులకు అమ్ముడుపోయినట్లేనని సంచలన ఆరోపణలు చేశారు. కొండా సురేఖ, ఆమె కుమార్తె సుస్మిత చేసిన తీవ్ర ఆరోపణలపై విచారణ జరపాలని డిమాండ్ చేసిన ఆయన... రాబోయే శాసనసభ సమావేశాల్లో కాంగ్రెస్ వైఫల్యాలను, ముఖ్యంగా 22ఏ భూముల స్కామ్‌ను ఎండగట్టేందుకు బీఆర్ఎస్ పక్కా వ్యూహాలతో సిద్ధంగా ఉందని వెల్లడించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరేందుకు దరఖాస్తు చేసుకున్నా.. ఆయనను తమ పార్టీలోకి తీసుకోబోమని జగదీశ్‌రెడ్డి వెల్లడించారు. ఎన్నికలకు ముందు కోమటిరెడ్డి సోదరులు బీఆర్ఎస్‌లోకి రావాలని ప్రయత్నాలు చేశారని పేర్కొన్న మాజీ మంత్రి.. అయినప్పటికీ ఆ ప్రయత్నాలను తమ పార్టీ తిరస్కరించిందని గుర్తుచేశారు. రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇస్తే డబ్బులకు అమ్ముడుపోయినట్లేనని జగదీశ్‌రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గతంలో పలువురు నేతలు బీఆర్ఎస్‌పై, పార్టీ నాయకత్వంపై నేరుగా విమర్శలు చేశారని.. అలాంటి వారిని తిరిగి పార్టీలోకి తీసుకునే విషయంలో జాగ్రత్తగా వ్యవహరిస్తామని తెలిపారు. కొండా సురేఖ, ఆమె కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించిన జగదీశ్‌రెడ్డి.. సంచలన వ్యాఖ్యలు చేశారు. బర్తరఫ్ చేయాల్సింది కొండా సురేఖను కాదని.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని సీఎం పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వంపై కొండా కుటుంబం అవినీతి ఆరోపణలు చేసిందని.. వాటిపై చర్యలు తీసుకోకుండా కొండా సురేఖపై చర్యలు తీసుకున్నారని జగదీశ్ రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి, కుంభకోణాలకు పాల్పడుతోందని తాము ఇప్పటికే కేంద్ర దర్యాప్తు సంస్థలకు ఆధారాలు పంపించామని పేర్కొన్నారు. అయితే ఇవన్నీ బీఆర్ఎస్ నేత చేసిన ఆరోపణలేనని, వాటిపై సంబంధిత సంస్థల అధికారిక నిర్ధారణ వెలువడలేదని గమనించాలి. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజులుగా ప్రజలను మోసం చేస్తోందని జగదీశ్‌రెడ్డి ఆరోపించారు. ఆ పార్టీ తీవ్ర అంతర్గత సంక్షోభంలో ఉందని విమర్శించారు. తెలంగాణలో ప్రస్తుతం గోదావరి, కృష్ణా నదుల్లో నీటి లభ్యత ఉన్నందున కృష్ణా జలాల్లో తెలంగాణ హక్కులను కాపాడుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఇంట్లో జరిగిన ఈడీ సోదాలపై కూడా ఆయన ప్రశ్నలు సంధించారు. ఆ దాడులపై ఈడీ ఎందుకు స్పష్టమైన ప్రకటన చేయలేదని నిలదీశారు. సీఎం రేవంత్‌రెడ్డి, తెలంగాణ మంత్రులకు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు మద్దతు ఉందని ఆరోపించారు. శాసనసభ ఎథిక్స్ కమిటీ నిజాయితీగా వ్యవహరించాలని జగదీశ్‌రెడ్డి కోరారు. పార్టీలు మారిన ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చేసిన వ్యాఖ్యలపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికల నాటికి పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన జరగకపోయినా.. రెండు తెలుగు రాష్ట్రాల్లో డీలిమిటేషన్ జరిగే అవకాశం ఉందని జగదీశ్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. ఏపీలో చంద్రబాబు ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని, డీలిమిటేషన్ ద్వారా ఆ రాజకీయ పరిస్థితి నుంచి బయటపడవచ్చని చంద్రబాబు భావిస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు.

# కేబినెట్‌లోకి రాములమ్మ..!?

## మంత్రి పదవి కోసం హైకమాండ్‌తో చర్చలు

## సుముఖంగా ఉన్న కాంగ్రెస్ అధిష్ఠానం!

**హైదరాబాద్,**

తెలంగాణ రాజకీయాల్లో కేబినెట్ పునర్వ్యవస్థీకరణ అంశం మరోసారి హాట్‌టాపిక్‌గా మారింది. కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తొలగించిన నేపథ్యంలో ఆమె స్థానంలో మరో మహిళా నేతను కేబినెట్‌లోకి తీసుకునే అవకాశంపై కాంగ్రెస్ హైకమాండ్ కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ ఎమ్మెల్సీ, సినీ నటి విజయశాంతి పేరు తెరపైకి వచ్చింది. ఆమె మంత్రి పదవి కోసం హైకమాండ్‌తో చర్చలు జరుపుతున్నట్లు పార్టీ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించడంతో ప్రస్తుతం రేవంత్ రెడ్డి కేబినెట్‌లో సీతక్క ఒక్కరే మహిళా మంత్రిగా ఉన్నారు. దీంతో సురేఖ స్థానంలో మరో మహిళా నేతకు మంత్రివర్గంలో అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్ఠానం భావిస్తున్నట్లు సమాచారం. కాంగ్రెస్ తరఫున పలువురు మహిళా ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ.. విజయశాంతికి అవకాశంఇవ్వాలనే ఆలోచన రాష్ట్ర నాయకత్వంలో ఉన్నట్లు తెలుస్తోంది. పాలకుర్తి ఎమ్మెల్యే మమిడాల యశస్విని రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికా రెడ్డి పేర్లు కూడా పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. తెలంగాణ రాజకీయాల్లో ఫైర్‌బ్రాండ్ నేతగా విజయశాంతి గుర్తింపు పొందారు. గతంలో బీఆర్ఎస్‌లో ఎంపీగా పనిచేసిన ఆమెకు ఆ పార్టీ రాజకీయాలు, నేతల వ్యవహారశైలిపై మంచి అవగాహన ఉందని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం బీఆర్ఎస్‌ను రాజకీయంగా ఎదుర్కొనే విషయంలో విజయశాంతి వంటి బలమైన వాయిస్ కేబినెట్‌లో ఉంటే పార్టీకి ప్రయోజనం చేకూరుతుందని కాంగ్రెస్ నాయకత్వం భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రభుత్వ నిర్ణయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంతో పాటు ప్రతిపక్షాల విమర్శలకు దీటుగా సమాధానం ఇవ్వగల నేతగా ఆమెను పరిగణిస్తున్నట్లు సమాచారం. మంత్రి పదవిపై చర్చల నేపథ్యంలో విజయశాంతి ఢిల్లీకి వెళ్లనున్నట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. హైకమాండ్ పెద్దలను కలిసి తన రాజకీయ భవిష్యత్తు, మంత్రి పదవిపై చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీ విజయశాంతికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చింది. పార్టీపై బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేయకుండా.. అప్పుడప్పుడు రాజకీయ అంశాలపై తనదైన శైలిలో స్పందిస్తూ వస్తున్నారు. దీంతో ఆమెకు మంత్రివర్గంలో అవకాశం ఇస్తే పార్టీకి మరింత బలమైన స్వరం లభిస్తుందని రాష్ట్ర నాయకత్వం భావిస్తున్నట్లు సమాచారం. అన్నింటికంటే ఆసక్తికరంగా.. విజయశాంతి కేబినెట్‌లో చేరితే హోంశాఖ కావాలని కోరుతున్నట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడలేదు. మరోవైపు కేబినెట్‌లోకి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను తీసుకునే అంశం కూడా పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే కేబినెట్‌లో రెండు ఖాళీలు ఉండగా.. తాజాగా కొండా సురేఖ బర్తరఫ్‌తో మొత్తం ఇద్దరు లేదా ముగ్గురు కొత్త ముఖాలను మంత్రివర్గంలోకి తీసుకోవాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. కొందరు సీనియర్ మంత్రుల శాఖలను మార్చే అవకాశాలపై కూడా కాంగ్రెస్ నాయకత్వం కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే విజయశాంతికి నిజంగానే మంత్రి పదవి దక్కుతుందా.. దక్కితే ఆమె కోరుకుంటున్న హోంశాఖనే కేటాయిస్తారా.. అనే అంశాలు ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. దీనిపై కాంగ్రెస్ అధిష్ఠానం తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

# పంజాబ్ సీఎంపై బీజేపీ సంచలన ఆరోపణలు

## 5 కోట్లకు రేప్ కేసులు సెటిల్ చేస్తున్నారు

## ఆడియో క్లిప్‌లను విడుదల చేసిన బీజేపీ

**న్యూఢిల్లీ**

ంజాబ్ రాజకీయాల్లో తీవ్ర కలకలం రేగింది. ముఖ్యమంత్రి భగవంత్ మాన్, ఆయన భార్య గురుప్రీత్ కౌర్‌పై బీజేపీ సంచలన ఆరోపణలు చేసింది. మధ్యవర్తుల ద్వారా అత్యాచారం కేసులను రూ.5 కోట్లకు సెటిల్ చేస్తున్నారని ఆరోపించింది. బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారీ గురువారం మీడియా సమావేశంలో ఈ ఆరోపణలు చేశారు. ఈ సందర్భంగా కొన్ని ఆడియో క్లిప్‌లను కూడా భండారీ విడుదల చేశారు. అందులో ఓ వ్యక్తి తన రాజకీయ పలుకుబడిని ప్రస్తావిస్తూ అత్యాచారం, ఇతర క్రిమినల్ కేసులను పరిష్కరించగలమన్నట్లు మాట్లాడుతున్నారని బీజేపీ తెలిపింది. అయితే ఈ ఆడియోలో భగవంత్ మాన్, గురుప్రీత్ కౌర్ పేర్లు ఎక్కడా ప్రస్తావనకు రాలేదు. ఆ క్లిప్‌ల ఆధారంగానే సీఎం పాత్రపై ప్రశ్నలు తలెత్తుతున్నాయని బీజేపీ పేర్కొంది. ఈ వ్యవహారం ఇన్‌స్టాగ్రామ్ ఇన్‌ఫ్లుయెన్సర్ గుర్విందర్ సింగ్ చాహల్ కేసుతో ముడిపడి ఉంది. ఓ మహిళను అపహరించి అత్యాచారం చేశారనే ఆరోపణలపై చాహల్‌ను పంజాబ్ పోలీసులు కొన్ని నెలల క్రితం అరెస్టు చేశారు. అయితే ఈ వారం ప్రారంభంలో ఆయన్ను పోలీసులు విడుదల చేశారు. దీనిపై కూడా రాజకీయ విమర్శలు వెల్లువెత్తాయి. "భగవంత్ మాన్, ఆయన భార్య మధ్యవర్తుల ద్వారా డబ్బులు వసూలు చేస్తూ కేసులను సెటిల్ చేస్తున్నారని" భండారీ ఆరోపించారు. రూ.5 కోట్లకు అత్యాచారం కేసులను పరిష్కరిస్తున్నారంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి నివాసం నుంచే ఇలాంటి వ్యవహారాలు నడుస్తున్నాయా? అని బీజేపీ ప్రశ్నించింది. ఈ ఆరోపణలపై పంజాబ్ ప్రభుత్వం, భగవంత్ మాన్ నుంచి తక్షణ స్పందన వెలువడినట్లు సమాచారం లేదు. దీంతో ఈ వ్యవహారం రాష్ట్ర రాజకీయాల్లో మరింత చర్చకు దారితీసింది.

# ఈడీ చేతికి వివేకా హత్య కేసు

## దర్యాప్తును వేగవంతం చేసిన ఈడీ

## కేసులో దస్తగిరి వాంగ్మూలం రికార్డు

అమరావతి, మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు దర్యాప్తును ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తీవ్రతరం చేసింది. ఈ కేసులో ప్రధాన సూత్రధారులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వారి మధ్య జరిగిన భారీ ఆర్థిక లావాదేవీలపై ప్రత్యేక దృష్టి సారించిన అధికారులు, కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరిని విచారిస్తున్నారు. వివేకా హత్య వెనుక ఆర్థిక మూలాలను, మనీ లాండరింగ్ కోణాన్ని వెలికితీసేందుకు ఈడీ ఈ దర్యాప్తును వేగవంతం చేసింది. హత్య వెనుక ఎర్ర గంగిరెడ్డి, దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డిలతో పాటు మరికొందరి మధ్య రూ. 40 కోట్ల డీల్ జరిగినట్లు వస్తున్న ఆరోపణలపై ఈడీ అధికారులు దస్తగిరిని ప్రశ్నిస్తున్నారు. ఇందులో భాగంగా వివేకా హత్యకు ముందు, ఆ తర్వాత అనుమానాస్పదంగా జరిగిన బ్యాంకు లావాదేవీల చిట్టాను బయటకు తీస్తున్నారు. అధికారుల ఆదేశాల మేరకు దస్తగిరి తన బ్యాంకు ఖాతాల స్టేట్‌మెంట్లతో విచారణకు హాజరయ్యారు. గతంలో సీబీఐ విచారణ సందర్భంగా... వివేకాను హత్య చేసేందుకు తనకు రూ. 5 కోట్లు ఇస్తామని ఒప్పందం చేసుకున్నట్లు దస్తగిరి వాంగ్మూలం ఇచ్చారు. నాటి సీబీఐ స్టేట్‌మెంట్‌ను ఆధారంగా చేసుకుని, ఆ నగదు ఎక్కడి నుంచి వచ్చింది? ఎవరెవరి ఖాతాల్లోకి బదిలీ అయిందనే విషయాలపై ఈడీ ఆరా తీస్తోంది. మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద చేపడుతున్న ఈ విచారణతో వైఎస్ వివేకా హత్య కేసులో కీలక సూత్రధారుల చుట్టూ ఉచ్చు బిగుస్తున్నట్లు తెలుస్తోంది.

# వరి ధాన్యం కొనుగోలుకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలి.

-జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు.



అర్జున్ సమాచారం. సెప్టెంబర్ 07. (స్టాఫ్ రిపోర్టర్) మంచిర్యాల జిల్లా.

మంచిర్యాల జిల్లా. సెప్టెంబర్ 7, 2026:వానాకాలం 2026-27 సంబంధించిన వరి ధాన్యం కొనుగోలు కొరకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళలతో కలిసి జిల్లా గిరిజన అభివృద్ధి సంస్థ, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, మెప్మా, డి సి ఎం ఎస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వానాకాలం 2026- 27 కు సంబంధించి జిల్లాలో అవసరమైన గోదాములను గుర్తించి సిద్ధం చేయాలని, సంబంధిత ఏజెన్సీ లతో సన్నాహక సమావేశాలు నిర్వహించి సమగ్ర కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎత్తైన ప్రదేశాలలో చదునుగా ఉండే ప్రాంతాలలో ఏర్పాటు చేసేలా చూడాలని, జిల్లాలో అక్టోబర్ 1వ తేదీ నాటికి సంబంధిత ఏజెన్సీలు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మౌలిక సదుపాయాలు సమకూర్చుకొని సిద్ధంగా ఉండాలని, అక్టోబర్ 1వ తేదీలోగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి పి సి ఎస్ ఎ పి అప్లికేషన్ లో 16 ప్రశ్నలకు రియల్ టైం ఫొటోస్ నమోదు చేయాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల రీ కన్ఫేషన్ త్వరితగతిన పూర్తి చేయించాలని, వానాకాలం సీజన్ కు సంబంధించి ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఆన్ లైన్ ప్రకారం ట్రక్ షీట్స్ జనరేషన్, గోనె సంచుల నిర్వహణ, లారీలకు జియో టాగింగ్ ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టేలా అవసరమైన ఏర్పాట్లను సిద్ధం చేయాలనీ తెలిపారు.

# అటవీ శాఖ అత్యున్నత అధికారి వినయ్ కుమార్ గారిని వారి కార్యాలయం లో కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.



జగిత్యాల జిల్లా ప్రతినిధి :: అర్జున్ సమాచారం సెప్టెంబర్ 7::

ఈ సందర్భంగా రాజజఖీ వినయ్ గారు రాజు ఇరిగేషన్ ఐఖీూ గారితో జూమ్ సమావేశం లో పాల్గొని అటవీ అనుమతుల పై చర్చించి మరల 10వ తేదీన మరొక సమావేశం నిర్వహిస్తామని అటవీ అనుమతుల పై స్క్రీనింగ్ కమిటి ఏర్పాటు చేస్తామని తెలిపారని అన్నారు.రోల్లవాగు ప్రాజెక్ట్ కు అతిత్వరలో అటవీ అనుమతుల మంజూరు కోసం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ,నేను నిరంతరం కృషి చేస్తున్నామని జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ తెలిపారు.

# వాహనాల తనిఖీల్లో 200 గ్రాముల గంజాయి పట్టివేత ఒక వ్యక్తి అరెస్టు.. బెల్లంపల్లి 1 టౌన్ పోలీస్

సి ఆర్. నెంబర్: 147/2026 యు/ ఎస్ ఇ సి: 8(ఛ) ఆర్/డబ్ల్యూ20(బి)(ఱఱ)(ఏ) ు 27(బి) ఎన్ డి పి ఎస్. ఏ సి టి

అర్జున్ సమాచారం సెప్టెంబర్ 7 బెల్లంపల్లి నియోజకవర్గం ప్రతినిధి
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి

నిన్న అనగా తేది.06.09.2026 నాడు సాయంత్రం పై అధికారుల ఆదేశాల మేరకు ఎస్సై డి. రామకృష్ణ , సిబ్బంది హెచ్ సి. ఆర్. శ్రీనివాస్ (2363), పి సి డి. జాన్సన్ (1058), హెచ్ జి ఎండి హాజీ (132) మరియు ఏ ఆర్ హెచ్ సి +. సత్యనారాయణ గారితో కలిసి ప్రభుత్వ వాహనం ఇన్నోవా నెంబర్: టీఎస్09 పిఏ 3562 లో ఎన్ హెచ్-363, పంచముఖి హనుమాన్ విగ్రహం వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా సుమారు 17:30 గంటలకు అనుమానాస్పదంగా వస్తున్న నలుపు ు ఎరుపు రంగు కలిసిన హోండా 125 మోటార్ సైకిల్ ను ఆపి తనిఖీ చేయగా, ఒక వ్యక్తి అక్రమంగా గంజాయి రవాణా చేస్తుండగా పట్టుబడ్డాడు.




నిందితుని వివరాలు:

గోమాసు ప్రకాష్, తండ్రి: నారాయణ, వయస్సు: 24 సం.లు, కులం: ూజ-మాల, వృత్తి: ప్రైవేట్ ఎలక్ట్రీషియన్, నివాసం: ఇం.నెం: 5-33, సాలుగుపల్లి గ్రామం, బెజ్జూర్ మండలం, కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా.

నేరం వివరాలు:

నిందితుడు మంచిర్యాలలో ఎలక్ట్రీషియన్ గా పనిచేస్తూ, గత 3 నెలలుగా గంజాయికి అలవాటు పడి, తన చెడు అలవాట్లకు డబ్బు కోసం తక్కువ ధరకు మహారాష్ట్రలోని బల్లార్షా రైల్వే స్టేషన్ వద్ద గుర్తు తెలియని వ్యక్తుల వద్ద గంజాయి కొనుగోలు చేసి, యువతకు ఎక్కువ ధరకు అమ్ముతున్నట్లు విచారణలో తెలిపాడు. తేదీ :05.09.2026 న మంచిర్యాల నుండి తన హోండా ఎస్పి
125 బైక్ నెంబర్: టీజీ19 4074 పై బయలుదేరి బెల్లంపల్లి రైల్వే స్టేషన్ వద్ద బైక్ పార్క్ చేసి, రైలులో బల్లార్షా వెళ్లి ఈ రోజు ఉదయం 09:00 గంటలకు 200 గ్రాముల గంజాయిని రూ.5000/- లకు కొనుగోలు చేసి, తిరిగి బెల్లంపల్లి వచ్చి, బజార్ ఏరియా నుండి తన గ్రామానికి వెళ్తూ బెజ్జూర్ పరిధిలో అమ్మేందుకు ప్రయత్నిస్తుండగా పట్టుబడ్డాడు.

స్వాధీనం చేసుకున్న సొత్తు: 1. 200 గ్రాముల ఎండు గంజాయి - విలువ సుమారు రూ.10,000/- 2. నలుపు ు ఎరుపు రంగు హోండా ఎస్పి125 బైక్. నెంబర్: టీఎస్19 40743. పి ఓ సి ఓ ఎక్స్3 - డార్క్ గ్రే మొబైల్ ఫోన్ (: ఐ ఎం ఈ ఐ).868305057637351 పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి, పై సొత్తును సీజ్ చేసి, నిందితుని అరెస్ట్ చేయడం జరిగింది.

కె. శ్రీనివాస రావు,
ఎస్ హెచ్ ఓ, బెల్లంపల్లి 1 టౌన్ పిఎస్

# ప్రజావసరాల స్థలాలను కాపాడండి..

## అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోండి: హైడ్రా ప్రజావాణికి 53 ఫిర్యాదులు



కాలనీలు, నివాస ప్రాంతాల్లో ప్రజావసరాల కోసం కేటాయించిన స్థలాల పరిరక్షణ, అక్రమ నిర్మాణాల తొలగింపు లక్ష్యంగా నిర్వహించిన హైడ్రా ప్రజావాణికి బాధితుల నుంచి పెద్ద సంఖ్యలో ఫిర్యాదులు వెల్లువెత్తాయి. దేవాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు, మార్కెట్లు, పార్కులు, నాలాలకు కేటాయించిన భూములను కబ్జా చేసి ప్లాట్లుగా మార్చి నిర్మాణాలు చేపడుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం నాటి ప్రజావాణిలో మొత్తం 53 ఫిర్యాదులు నమోదు కాగా, వాటన్నింటినీ హైడ్రా అడిషనల్ కమిషనర్ డి. ఆనంద్‌కుమార్ క్షుణ్ణంగా పరిశీలించి తక్షణ పరిష్కార బాధ్యతలను సంబంధిత శాఖల అధికారులకు అప్పగించారు.ప్రజావాణిలో ఆలయాలు, ప్రజా ఉపయోగ భూముల ఆక్రమణలపై ప్రధానంగా ఫిర్యాదులు అందాయి. రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలంలోని బాలాపూర్ పెద్ద చెరువు సమీపంలో సర్వే నంబర్ 334/ఏ పరిధిలోని వందేళ్ల నాటి శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ స్థలాన్ని రియల్ వెంచర్‌లో కలిపి అమ్మేశారని స్థానికులు ఆరోపించారు. హయత్‌నగర్ మండలం బాగ్ హయత్‌నగర్ ఐపీఎం బ్లడ్ బ్యాంక్ కాలనీ లేఅవుట్‌లో ఆలయం కోసం కేటాయించిన 600 చదరపు గజాల స్థలాన్ని ప్రైవేట్ వ్యక్తులు కబ్జా చేశారని కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు తెలిపారు. ఖాజాగూడ సాయి ఐశ్వర్య కాలనీలో ప్రజావసరాల నిమిత్తం జీహెచ్‌ఎంసీకి గిఫ్ట్ డీడ్ ద్వారా అప్పగించిన 5,870 చదరపు గజాల విస్తీర్ణంలోని మూడు స్థలాలను కొందరు ఆక్రమించేందుకు యత్నిస్తున్నారని వినతిపత్రం సమర్పించారు.మరోవైపు బాలానగర్ పరిధిలోని సర్వే నంబర్ 1, సీ.ఎస్.-14 ప్రభుత్వ భూమిలో 1,303 చదరపు గజాల స్థలానికి జీహెచ్‌ఎంసీని తప్పుదోవ పట్టించి నిర్మాణ అనుమతులు పొందారని, దీనిపై సమగ్ర విచారణ జరిపి అనుమతులు రద్దు చేయాలని స్థానికులు కోరారు.సరూర్‌నగర్ నాదర్‌గుల్ టెలికాం ఎంప్లాయీస్ సొసైటీ లేఅవుట్‌లో 200 చదరపు గజాల ప్లాట్‌ను అక్రమంగా ఆక్రమించి చేపడుతున్న నిర్మాణాలను తొలగించాలని, మేడ్చల్ జిల్లా కీసర మండలం కుందన్‌పల్లి టీపీఎస్ చాముండిపట్నం లేఅవుట్‌లో మార్కెట్ ప్లేస్ కోసం ఉద్దేశించిన స్థలాన్ని ఆక్రమించి ప్రీకాస్ట్ ప్రహరీ గోడలు నిర్మించారని ఫిర్యాదుదారులు హైడ్రా దృష్టికి తెచ్చారు. వీటితో పాటు వనస్థలి హిల్స్‌లో నాలా ఆక్రమణలను తొలగించాలని, వనస్థలిపురం నుంచి మాన్సూరాబాద్ పెద్ద చెరువులోకి మురుగునీరు చేరకుండా చూడటంతో పాటు చెరువు పరిసరాల్లోని అక్రమ డెయిరీ ఫారాలను తొలగించి చెరువును పరిరక్షించాలని స్థానికులు కోరారు.

# సంపూర్ణ అక్షరాస్యత సాధనే లక్ష్యం:వయోజన విద్యాశాఖ డీడీ కె. అనిత

అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 8న రంగారెడ్డి జిల్లావ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో భారీ అవగాహన ర్యాలీలు, అక్షర యజ్ఞ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వయోజన విద్యా శాఖ ఉప సంచాలకులు (డీడీ) కె. అనిత తెలిపారు.జిల్లాలో సంపూర్ణ అక్షరాస్యత సాధనే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'ఉల్లాస్ - నవభారత సాక్షరతా కార్యక్రమం' కేవలం అధికారిక కార్యక్రమం మాత్రమే కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆమె స్పష్టం చేశారు.సమాజంలో చదువుకున్న ప్రతి పౌరుడు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఒక ఉపాధ్యాయుడిగా మారాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రతి అక్షరాస్యుడు కనీసం ఒకరు లేదా ఇద్దరికి చదువు నేర్పించి, జిల్లాను సంపూర్ణ అక్షరాస్యత కలిగిన ప్రాంతంగా తీర్చిదిద్దడంలో భాగస్వాములు కావాలని కోరారు. ముఖ్యంగా స్వయం సహాయక సంఘాల మహిళల సాధికారతే లక్ష్యంగా ఈ కార్యక్రమం కొనసాగు తోందని, మహిళలు ప్రాథమిక చదువుతో పాటు డిజిటల్, ఆర్థిక మరియు నిత్య జీవిత నైపుణ్యాలను అలవర్చుకుని ఆత్మగౌరవంతో కుటుంబ జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకోవాలని ఆకాంక్షించారు.మండల కేంద్రాల్లో నిర్వహించే ఈ కార్యక్రమాలలో మండల విద్యాశాఖ అధికారులు (ఎంఈవోలు), సీఆర్పీలు, వాలంటీర్ ఉపాధ్యాయులు, ఎస్‌హెచ్‌జీ మహిళలు, ప్రజాప్రతినిధులు మరియు అభ్యసనదారులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని డీడీ అనిత విజ్ఞప్తి చేశారు.

# ప్రణాళికా సంఘం వైస్ చైర్‌పర్సన్‌గా గద్వాల విజయలక్ష్మి బాధ్యతల స్వీకరణ



రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్‌పర్సన్‌గా, క్యాబినెట్ మంత్రి హోదాతో గద్వాల విజయలక్ష్మి సోమవారం మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ప్రజాభవన్‌కు చేరుకున్న ఆమెకు వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం వేద మంత్రోచ్ఛరణల మధ్య ఆమె బాధ్యతల స్వీకార దస్త్రంపై సంతకం చేశారు. అనంతరం ప్రజావాణి హాల్‌ను పరిశీలించి, ప్రజా సమస్యల పరిష్కార ప్రక్రియ అమలు తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గానీ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గానీ ప్రణాళికా సంఘం వైస్ చైర్‌పర్సన్ పదవిలో మహిళలకు అవకాశం లభించలేదని, తొలిసారిగా ఒక మహిళకు ఈ బాధ్యత అప్పగించడం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. ఈ నియామకాన్ని వ్యక్తిగత గౌరవంగా కాకుండా రాష్ట్రంలోని మహిళలకు, ముఖ్యంగా బీసీ మహిళలకు లభించిన గుర్తింపుగా భావిస్తున్నట్లు తెలిపారు.పరిపాలనలో, నిర్ణయాధికారాల్లో మహిళలకు మరింత ప్రాధాన్యం దక్కాలనే స్పష్టమైన సందేశాన్ని ఈ నిర్ణయం ఇస్తోందని చెప్పారు.రాష్ట్రంలో కీలక పదవుల్లో మహిళలకు ప్రాధాన్యమిస్తూ సామాజిక న్యాయం, మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఆమె పేర్కొన్నారు. తనపై నమ్మకంతో ఈ గురుతర బాధ్యతను అప్పగించిన ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ అగ్ర నాయకత్వం సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్, మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, పార్టీ నాయకత్వానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.బాధ్యతాయుతంగా ప్రజాసేవ చేస్తానని స్పష్టం చేశారు.

# ఎమ్మెల్సీ తాతా మధు తక్షణమే రాజీనామా చేయాలి



శాసనసభాపతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాతా మధు తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని, స్పీకర్‌కు బేషరతుగా క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీలు శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీలు వినతిపత్రం అందజేశారు.అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అత్యున్నత స్థానంలో ఉన్న శాసనసభాపతిని అవమానించేలా మాట్లాడటం బీఆర్ఎస్ నేతల అహంకారానికి పరాకాష్ట అని, ఈ వ్యవహారంపై ప్రతిపక్ష నేత కేసీఆర్ తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. దళిత వర్గానికి చెందిన స్పీకర్‌పై అనుచితంగా మాట్లాడితే ఊరుకునేది లేదని, కేసీఆర్ దీనిపై స్పందించకుంటే దళిత సమాజం బీఆర్ఎస్ నేతలను రోడ్లపై తిరగనివ్వబోదని హెచ్చరించారు. నిబంధనలను ఉల్లంఘించిన ఎమ్మెల్సీ తాతా మధుపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మండలి చైర్మన్‌కు ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు.నిన్నటి ఎల్పీ సమావేశంలో శాసనసభాపతిని అవమానించాలని కేసీఆరే స్వయంగా దిశానిర్దేశం చేశారా అని నిలదీశారు. కేసీఆర్‌ను చూసి కేటీఆర్, ఆయనను చూసి మిగతా నాయకులు అహంకారంతో మాట్లాడుతున్నారని మండిపడ్డారు.ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ఉన్నప్పటికీ, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తించడం సరికాదని హితవు పలికారు. సభలో ప్రజా సమస్యలపై మాట్లాడే అవకాశం ఉన్నా, రోడ్లపై ధర్నాలు చేయడం కేవలం రాజకీయ డ్రామా మాత్రమేనని కొట్టిపారేశారు. ప్రతిపక్ష నేతతో పాటు ఆ పార్టీ ప్రజాప్రతినిధులకు ప్రజా సమస్యలపై చర్చించాలనే చిత్తశుద్ధి లేదని, ఉనికిని చాటుకోవడానికే కేటీఆర్ నాటకాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు.

# స్వచ్ఛ వాయు సర్వేక్షణ్ - 2026 పురస్కారాల ప్రదానం

## స్వచ్ఛమైన గాలి విలాసం కాదు ప్రాథమిక అవసరం

కేంద్ర పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్వచ్ఛమైన గాలి దినోత్సవాన్ని పురస్కరించుకుని న్యూఢిల్లీలో 'స్వచ్ఛ వాయు దివస్ - 2026' ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ స్వచ్ఛ వాయు కార్యక్రమం (ఎన్‌సీఏపీ) కింద ఉత్తమ ప్రతిభ కనబరిచిన నగరాలు, వార్డులకు 5వ 'స్వచ్ఛ వాయు సర్వేక్షణ్' పురస్కారాలను అందజేశారు. జాతీయ హరిత ట్రిబ్యునల్ (ఎన్జీటీ) చైర్‌పర్సన్ జస్టిస్ ప్రకాశ్ శ్రీవాస్తవ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు అవార్డులను ప్రదానం చేయడంతో పాటు, ఎన్‌సీఏపీ ఉత్తమ విధానాల సంకలనాన్ని (కంపెండియం) ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జస్టిస్ ప్రకాశ్ శ్రీవాస్తవ మాట్లాడుతూ, స్వచ్ఛమైన గాలి అనేది విలాసం కాదని, ప్రతి పౌరుడికీ అది ఒక ప్రాథమిక అవసరమని స్పష్టం చేశారు. అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ పరస్పర విరుద్ధమైనవి కావని, ప్రజల జీవన ప్రమాణాలను కాపాడుకుంటూనే రెండింటినీ సమన్వయంతో ముందుకు తీసుకెళ్లవచ్చని పేర్కొన్నారు. వాయు కాలుష్యం ఏ ఒక్క ప్రాంతానికో పరిమితమైనది కాదని, విస్తృత మూలాల నుంచి ఉత్పన్నమయ్యే ఈ సంక్లిష్ట సమస్యను పరిష్కరించడంలో స్థానిక సంస్థలు కీలకమైన పాత్ర పోషించాలని సూచించారు. సరైన ప్రణాళిక, క్షేత్రస్థాయి కార్యాచరణ ఉంటే స్వచ్ఛమైన గాలిని సాధించడం సుసాధ్యమేనని అవార్డులు సాధించిన నగరాలు నిరూపించాయని, సమాజంలోని అన్ని వర్గాల భాగస్వామ్యంతో మూలాల వద్దే కాలుష్యాన్ని అరికట్టేందుకు సరికొత్త సాంకేతికతలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.కేంద్ర పర్యావరణ శాఖ కార్యదర్శి తన్మయ్ కుమార్ మాట్లాడుతూ, వాయు కాలుష్య నివారణ అనేది ఏదో ఒకరోజుతో ముగిసేది కాదని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించడానికి ఇది ఒక నిరంతర ప్రజా ఉద్యమంగా మారాలని ఆకాంక్షించారు. దేశవ్యాప్తంగా 130 నగరాల్లో వాయు నాణ్యత పర్యవేక్షణకు 'ప్రాణ' పోర్టల్ ద్వారా ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశామని, కాలుష్య నివారణ చర్యల కోసం రూ. 16,425 కోట్ల నిధులను అందించామని వివరించారు. ఎన్‌సీఏపీ అమలు ఫలితంగా 2017-18తో పోలిస్తే 2025-26 నాటికి 108 నగరాల్లో పీఎం10 కాలుష్య తీవ్రత తగ్గిందని తెలిపారు. ఇందులో 72 నగరాలు 20 శాతానికి పైగా, 26 నగరాలు 40 శాతానికి పైగా కాలుష్యాన్ని తగ్గించగలిగాయని, 14 నగరాలు జాతీయ వాయు నాణ్యత ప్రమాణాలను అందుకున్నాయని వెల్లడించారు. రోడ్డు దుమ్ము, వాహన, పారిశ్రామిక ఉద్గారాల నియంత్రణతో పాటు వ్యర్థాల నిర్వహణలో అవార్డు గ్రహీత నగరాలు అవలంబించిన ఉత్తమ పద్ధతులను ఇతర నగరాలూ ఆచరణలో పెట్టాలని కోరారు.



PRGI NO: TGTEL/25/A5514
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక
సినిమా
CINEMA



# హార్దిక్ పాండ్యాతో అమీషా పటేల్ డేటింగ్ రూమర్స్..

టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా క్రికెట్‌తో పాటు తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన వార్తలతోనూ తరచూ సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారుతుంటారు. తాజాగా బాలీవుడ్ నటి అమీషా పటేల్తో హార్దిక్‌కు సంబంధం ఉందంటూ సోషల్ మీడియాలో ఓ రూమర్ వైరల్ కావడం చర్చనీయాంశంగా మారింది. అయితే ఈ గాసిప్‌పై అమీషా పటేల్ ఇచ్చిన సమాధానం ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఇటీవల ఓ స్టార్ హోటల్‌లో జరిగిన విందులో అమీషా పటేల్, హార్దిక్ పాండ్యా పాల్గొన్నట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా అమీషా తన స్నేహితులకు హార్దిక్‌ను పరిచయం చేస్తూ అతడి భుజంపై చేయి వేసిన ఓ సన్నివేశం సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ దృశ్యాన్ని ఓ నెటిజన్ ఎక్స్‌లో షేర్ చేస్తూ.. రెడ్డిట్‌లో హార్దిక్, అమీషా గురించి వస్తున్న రూమర్లు నిజమే కావచ్చంటూ కామెంట్ చేశాడు. ఇద్దరి మధ్య ఏదో నడుస్తోందని అనుమానం వ్యక్తం చేయడంతో ఈ పోస్ట్ వైరల్‌గా మారింది. అయితే సాధారణ స్నేహాన్ని కూడా డేటింగ్‌కు ముడిపెట్టడంపై అమీషా పటేల్ తీవ్రంగా స్పందించారు. తనపై వచ్చిన డేటింగ్ రూమర్‌ను చూసిన అమీషా.. సదరు నెటిజన్ పోస్ట్‌ను ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో షేర్ చేశారు. అంతేకాదు, తనదైన వ్యంగ్యంతో గట్టిగా కౌంటర్ ఇచ్చారు. హార్దిక్ భుజంపై చేయి వేయడాన్ని ప్రేమకు గుర్తుగా చూడటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించేలా ఆమె స్పందించారు. ఒక మహిళ తన స్నేహితుడి భుజంపై చేయి వేయడం కూడా డేటింగ్‌కు సంకేతంగా భావించడం సరికాదని ఆమె తన సమాధానంతో స్పష్టం చేశారు.





# నందమూరి మోక్షజ్ఞ అరంగేట్రం

నందమూరి అభిమానులు సుదీర్ఘంగా నిరీక్షిస్తున్న క్షణం రానే వచ్చింది. అగ్ర కథానాయకుడు బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞ తొలి చిత్రానికి రంగం సిద్ధమైంది. గత కొన్నేళ్లుగా వస్తున్న ఊహాగానాలను నిజం చేస్తూ ఆదివారం నందమూరి మోక్షజ్ఞ అరంగేట్ర చిత్రం తాలూకు ప్రకటన వెలువడింది. మల్లిడి వశిష్ట దర్శకత్వం వహించబోతున్న ఈ చిత్రాన్ని అగ్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మించబోతున్నారు. ఆదివారం మోక్షజ్ఞ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ఆయన్ని కలిసి శుభాకాంక్షలు అందజేశారు. 'కూన గుహను వీడింది. సింహంలా అడవిలోకి అడుగుపెట్టింది. హ్యాపీబర్త్‌డే మోక్షజ్ఞ' అంటూ మైత్రీ మూవీ మేకర్స్ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ పెట్టింది. సినిమా ఎంట్రీ విషయంలో మోక్షజ్ఞ పక్కా ప్రణాళికతో సిద్ధమయ్యారని, అన్ని అంశాల్లో శిక్షణ తీసుకున్నారని తెలిసింది. ఈ చిత్రానికి సంబంధించిన ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో వెల్లడించనున్నారు.

# దైవిక శక్తి మమ్మల్ని నడిపించింది

సుమంత్, ఐశ్వర్యరాజేష్ జంటగా నటిస్తున్న స్పిరిచ్యుయల్ మిస్టరీ థ్రిల్లర్ 'మహేంద్రగిరి వారాహి'. సంతోష్ జాగర్లపూడి దర్శకుడు. కలిపు మధు, లక్ష్మణ్ నిర్మిస్తున్నారు. ఈ నెల 11న ప్రేక్షకుల ముందుకురానుంది. ఆదివారం హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ వేడుకకు అక్కినేని అఖిల్, సిద్ధు జొన్నలగడ్డ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అఖిల్ అక్కినేని మాట్లాడుతూ 'ఇటీవలకాలంలో మంచి కంటెంట్ ఉన్న సినిమాలకు ఆదరణ దక్కుతున్నది. ఇది ఆ తరహా చిత్రమే అనిపిస్తున్నది. నాకు చిన్నతనం నుంచే సుమంత్ అన్నతో గొప్ప అనుబంధం ఉంది. ఏం కావాలన్నా కాదనకుండా తెచ్చి పెట్టేవాడు



# అంతా రాములోరు చూస్కుంటారు..

యువ హీరో సంగీత్ శోభన్, అనస్వర రాజన్ జంటగా నటిస్తున్న వినోదాత్మక ప్రేమకథ 'అంతా రాములోరు చూస్కుంటారు'. పల్నాటి సూర్యప్రతాప్ దర్శకుడు. ధీరజ్ మొగిలినేని, గిరిబాబు వల్లభనేని నిర్మాతలు. ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్నది. టైటిల్ గ్లింప్స్ లాంచ్ ఈవెంట్‌ని హైదరాబాద్‌లో నిర్వహించారు. గోదావరి నేపథ్యంలో సాగే ప్రేమకథ ఇదని, ఆడియన్స్ తప్పకుండా ఈ సినిమాలో ప్రేమలో పడిపోతారని నిర్మాత ధీరజ్ మొగిలినేని చెప్పారు. 'అంతా రాములోరు చూస్కుంటారు' అనే టైటిల్ తాము ఊరికే పెట్టలేదని, దాని వెనుక కాన్సెప్ట్ ఉందని దర్శకుడు పల్నాటి సూర్యప్రతాప్ తెలిపారు. 'ఇందులో నా పేరు మారుతి. జీవిత భారమంతా రాముడిపై వదిలేసి బతికే యువకుడిగా కనిపిస్తా. ఇది అనుభూతిని పంచే ప్రేమకథ' అని హీరో సంగీత్‌శోభన్ పేర్కొన్నారు.

# శుభం కోరుకునే 'కామ్రేడ్ కళ్యాణ్'

"కామ్రేడ్' అంటే స్నేహితుడు. కళ్యాణ్ అంటే శుభం. ఎప్పుడూ పక్కవారి శుభం కోరుకునే స్నేహితుడన్నమాట. ఈ సినిమా ఫస్టాఫ్ అంతా సరదాగా ఉంటుంది. నెమ్మదిగా కథలోకి వెళ్లాక సత్య ఎంటరవుతాడు. అక్కడ్నుంచి చాలా వెరైటీ ఫన్ ఉంటుంది. ఈ సినిమా అందరికీ కచ్చితంగా నచ్చుతుంది' అని హీరో శ్రీవిష్ణు అన్నారు. ఆయన కథానాయకుడిగా రానున్న కామెడీ ఎంటర్‌టైనర్ 'కామ్రేడ్ కళ్యాణ్'. జానకిరామ్ మారెళ్ల దర్శకుడు. వెంకటకృష్ణ కర్నాటి, సీతా కర్నాటి నిర్మాతలు. అక్టోబర్ 9న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఈ సినిమా టీజర్ లాంచ్ ఈవెంట్‌ని హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. పీపుల్‌స్టార్ ఆర్.నారాయణమూర్తి, అగ్ర రచయిత విజయేంద్రప్రసాద్, దర్శకులు బాబీ, శివ నిర్వాణ, వీఎన్ ఆదిత్య, నందినీరెడ్డి ఈ కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసి చిత్రానికి బృందానికి శుభాకాంక్షలు అందించారు.





# మంచిర్యాల జిల్లా జన్నారం మండల కమిటీ ఎన్నిక

## నాడు దేశానికి సేవ నేడు జాతికి సేవ గొనె ప్రభాకర్ మాదిగ

**జన్నారం ప్రతినిధి: అర్జున్ సమాచారం సెప్టెంబర్ :**



పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు, జన్నారం మండల ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని.ఎన్నుకోవడం జరిగింది...
ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ...
-లింగంపల్లి శ్రీనివాస్ మాదిగ
జిల్లా ఇన్చార్జి గారు పాల్గొన్నారు...
వారి ఆధ్వర్యంలో ఈరోజు మండల కమిటీ ఎన్నిక నిర్వహించడం జరిగింది ఎన్నికైన జన్నారం మండల కమిటీ.

- మండల అధ్యక్షులుగా:
- గొనె ప్రభాకర్ మాదిగ
- అధికార ప్రతినిధిగా:
- కొండూకురి ప్రశాంత్ మాదిగ
- ప్రధాన కార్యదర్శిగా:
- దుమల్ల ప్రవీణ్ మాదిగ
- చిట్యాల వెంకటేష్ మాదిగ
- ఉపాధ్యక్షులుగా:
- ఉపారపు శేఖర్ మాదిగ

వీరిని ఎన్నుకోవడం జరిగింది. ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు గోనె ప్రభాకర్.మాట్లాడుతూ ఆర్మీ గా దేశానికి 15 సంవత్సరాలు సేవ సేసాను.గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ. స్థాపించిన ఎమ్మార్పీఎస్ సంఘానికి ముందుండి సేవ చేస్తానని అన్నారు.
ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జి కొండుకూరి ప్రభుదాస్ మాదిగ, జిల్లా నాయకులు మామిడిపెల్లి ఇంద్రయ్య. మాదిగ, దమల్ల ఎల్లయ్య మాదిగ, దుమల్ల రమేష్ మాదిగ, సత్యనారాయణ మాదిగ, మంద రాజేష్ మాదిగ,,కత్తెర పాక రాజేష్ మాదిగ, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జన్నారం మండలఅధికార ప్రతినిధిగా కొండకూరు ప్రశాంత్. మండల ఉపాధ్యక్షులుగా ఉపారాపు శేఖర్





**జన్నారం ప్రతినిధి: అర్జున్ సమాచారం సెప్టెంబర్ 6:**

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు. గౌరవ పద్మశ్రీ మందకృష్ణ.మాదిగ గారి ఆదేశాల మేరకు మంచిర్యాల జిల్లా ఇంచార్జ్ లింగంపల్లి శ్రీనివాస్. జన్నారం మండల.వీ౹ూా. అధికార ప్రతినిధిగా కొండకూరు ప్రశాంతును.అలాగే. వీ౹ూా.మండల ఉపాధ్యక్షులుగా ఉప్పారపు శేఖర్. ను నియమించారు. ప్రశాంత్. శేఖరు.మాట్లాడుతూ ప్రతి గ్రామ కమిటీ నుండి మొదలుకొని ఎమ్మార్పీఎస్ నూతన యువ కమిటీలను నిర్మించి ఎమ్మార్పీఎస్ గ్రామ గ్రామాన బలోపేతం చేస్తామని వారు అన్నారు.

# టేకుమట్ల శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, ఘనంగా పల్లకి సేవ

**అర్జున్ సమాచారం చెన్నూరు నియోజకవర్గం ప్రతినిధి**



టేకుమట్ల : గ్రామంలోని శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో ఈరోజు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు వేద మంత్రాల మధ్య స్వామివారికి అభిషేకం, అర్చన, హారతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు అనంతరం స్వామివారి పల్లకి సేవ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిగింది. పల్లకిలో కొలువైన స్వామివారిని భక్తులు భజనలు, కోలాటాలతో గ్రామ వీధుల్లో ఊరేగించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టేకుమట్ల సర్పంచ్ బల్ల వెంకటేష్ పాల్గొని స్వామివారి పల్లకి సేవలో భాగమయ్యారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళా భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. గ్రామంలో సుఖసంతోషాలు, పాడిపంటలు, ప్రజల ఆయురారోగ్యాల కోసం ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు సర్పంచ్ తెలిపారు.

# జగిత్యాల గ్రామీణ మండలం కల్లెడ వద్ద చెట్టుకు ఢీకొన్న కారు.

**జగిత్యాల జిల్లా ప్రతినిధి :: అర్జున్ సమాచారం సెప్టెంబర్ 7::**

కారులో ప్రయాణిస్తున్న ముగ్గురికి తీవ్ర గాయాలు పరిస్థితి విషమం. .. జగిత్యాల ఆస్పత్రికి తరలింపు. క్షతగాత్రులు మంచిర్యాల జిల్లా దండెపల్లి మండలం గుడి దేవ్ గ్రామానికి చెందిన వారుగా గుర్తింపు.



# ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పకడ్బందీగా పూర్తి చేయాలి.

## -రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి, జిల్లా ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ యోగితా రాణా.

**అర్జున్ సమాచారం. సెప్టెంబర్ 07. (స్టాఫ్ రిపోర్టర్) మంచిర్యాల జిల్లా.**

మంచిర్యాల జిల్లా:సెప్టెంబర్ 7, 2026: జిల్లాలో చేపట్టిన ఎస్ ఐ ఆర్ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా పూర్తి చేయాలని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి, జిల్లా ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ యోగితా రాణా అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, స్పెషల్





డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ లతో కలిసి ఎ.ఈ.ఆర్.ఓ.లు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి, జిల్లా ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ మాట్లాడుతూ ఎస్ఐఆర్-2026 లో భాగంగా జిల్లాలో 1 లక్షా 70 వేల మ్యాపింగ్ కాని, అనమోలీస్ ఓటర్ల సంబంధిత నోటీసులు జనరేట్ చేయడం జరిగిందని, జనరేట్ చేసిన 1 లక్షా 10 వేల నోటీసులు పంపిణీ చేసి, మిగిలిన 60 వేల నోటీసులు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. జిల్లాలో 3 ఈ.ఆర్.ఓ. లు, 18 ఎ.ఈ.ఆర్.ఓ.లు, అదనంగా కేటాయించబడిన 18 ఎ.ఈ.ఆర్.ఓ.లు ఎస్ ఐ ఆర్ సంబంధిత క్లైయిమ్స్ ఒ అబ్జెక్షన్ ప్రక్రియపై పని చేస్తున్నారని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు 18 సంవత్సరాలు నిండి ఓటు హక్కుకు అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలని, నోటీసులు జారీ అయిన ప్రతి ఒక్కరు సంబంధిత డాక్యుమెంట్లను సమర్పించేలా వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. భారత ఎన్నికల సంఘంచే జారీ చేయబడిన 11 డాక్యుమెంట్లలో నుంచి మాత్రమే సంబంధిత ఓటర్లు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని, బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్లకు నోటీసుల జారీ, సంబంధిత డాక్యుమెంట్ల సమర్పణ తదితర అంశాలపై మరొకసారి శిక్షణ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నో మ్యాపింగ్, అనమోలీస్, ఎ.ఎస్.డి. జాబితాను సంబంధిత బూత్ స్థాయి ఏజెంట్లకు అందించాలని, బూత్ స్థాయి అధికారులు నోటీసులు జారీ అయిన ఓటర్లు సమర్పించాల్సిన డాక్యుమెంట్లపై వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. అర్హత కలిగిన ఏ ఒక్కరూ కూడా ఓటు హక్కును కోల్పోకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ లతో కలిసి ఎ ఈ ఆర్ ఓ లు, అదనపు ఎ ఈ ఆర్ ఓ లతో ఎస్ ఐ ఆర్- 2026 ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పూర్తి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. బూత్ స్థాయి అధికారులకు, సూపర్వైజర్ లకు నియమ నిబంధనలపై శిక్షణ నిర్వహించాలని తెలిపారు. నో మ్యాపింగ్, అనమోలీస్, ఎ ఎస్ డి జాబితాను సంబంధిత రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేయాలని తెలిపారు. ఎస్ ఐ ఆర్ కు ప్రతిరోజు కొంత సమయం ప్రత్యేకంగా కేటాయించాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కమ్యూనిటీ సర్టిఫికెట్ నిబంధనలను అనుసరించి త్వరితగతిన జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అంతకుముందు జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో గల సింగరేణి అతిథి గృహానికి చేరుకున్న విద్యాశాఖ కార్యదర్శి, జిల్లా ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ యోగితా రాణా ను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు), ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ లతో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. అనంతరం నస్పూర్ లో గల 250, 251, 252, 253 పోలింగ్ కేంద్రాలను సందర్శించి సంబంధిత బూత్ స్థాయి అధికారులకు పలు సూచనలు చేశారుఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి. - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.

**అర్జున్ సమాచారం. సెప్టెంబర్ 07. (స్టాఫ్ రిపోర్టర్) మంచిర్యాల జిల్లా.**



మంచిర్యాల జిల్లా:సెప్టెంబర్ 7, 2026:ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి .చంద్రయ్య, వి.రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మందమర్రి మండలం యాపల్ ప్రాంతానికి చెందిన గాజుల ఈశ్వరి తన భర్త చనిపోయారని, దినసరి కూలీగా పనిచేస్తూ తన పిల్లలను పోషించుకుంటున్నానని నిరుపేద అయిన తనకు రెండు పడక గదుల ఇల్లు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణం తెలంగాణ నగర్ కు చెందిన బి.కస్తూరి తన ఇంటి ముందు ఉన్న విద్యుత్ స్తంభానికి ఏర్పాటుచేసిన సపోర్టు వైరు ప్రమాదకరంగా ఉందని, తొలగించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హాజీపూర్ మండలం కొండపల్లి గ్రామానికి చెందిన గడ్డం ముకుందర్ రెడ్డి తనకు గల వ్యవసాయ భూమిని ఎల్లంపల్లి ప్రాజెక్టులో రికార్డు నుండి తొలగించారని, రైతుబంధు, రుణమాఫీ రాకపోవడంతో నష్టపోతున్నానని, రికార్డులు సవరించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. లక్షెట్టిపేట మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన కల్లు సునీత తాను నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటికి సంబంధించిన బిల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. లక్షెట్టిపేట మండలం తలమల గ్రామానికి చెందిన పూసం రత్నుబాయి తాను జి.ఎన్.ఎం. పూర్తి చేశానని, చందారం గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. తల సేమియా వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు కాసర్ల శ్రీనివాస్, చుంచు శంకర్ వర్మ తమ దరఖాస్తులో ప్రతినెల 1 వేయి యూనిట్ల రక్తం సేకరించే విధంగా జిల్లా స్థాయి సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి వార్షిక రక్తదాన క్యాలెండర్ రూపొందించడంతో పాటు ఆరోగ్యశ్రీ పెండింగ్ నిధులను విడుదల చేయాలని కోరారు. మందమర్రి మండలం విద్యానగర్ కు చెందిన మాచర్ల చైతన్య తాను విద్యానగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఆయాగా విధులు నిర్వహిస్తున్నానని, ఆర్డర్ కాపీ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నోటీసుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలి

## -రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.

**అర్జున్ సమాచారం. సెప్టెంబర్ 07. (స్టాఫ్ రిపోర్టర్) మంచిర్యాల జిల్లా.**

మంచిర్యాల జిల్లా: ప్టెంబర్ 7, 2026:ఎస్ఐఆర్ లో భాగంగా నోటీసుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఈ.ఆర్.ఓ.లు , ఎ.ఈ.ఆర్.ఓ లతో ఎస్ఐఆర్ ప్రక్రియపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎస్ఐఆర్ లో భాగంగా నో మ్యాపింగ్, అనామోలీస్ జాబితాకు సంబంధించిన ఓటర్లకు నోటీసులు జారీ చేసే ప్రక్రియను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని, నోటీసుల జారీ అనంతరం భారత ఎన్నికల సంఘం ద్వారా పేర్కొనబడిన డాక్యుమెంట్ల ద్వారా పరిశీలన చేసి ప్రక్రియని త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. సంబంధిత ఈ.ఆర్.ఓ. లు కార్యాచరణ ప్రకారం హియరింగ్ ఏర్పాటుచేసి సరైన డాక్యుమెంట్లను మాత్రమే పోర్టల్ లో నమోదు చేసేలా కృషి చేయాలని, జిల్లా ఎన్నికల అధికారులు తమ లాగిన్ లో త్వరగా క్లియర్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎస్ఐఆర్ సంబంధిత హెల్ప్ డెస్క్ లను జిల్లా స్థాయిలో, ఈ.ఆర్.ఓ. కార్యాలయాలలో ఏర్పాటు చేయాలని, బూత్ స్థాయి అధికారులు నోటీసులు అందించిన వెంటనే సమర్పించవలసిన డాక్యుమెంట్లపై ఓటర్లకు అవగాహన కల్పించాలని తెలిపారు. దాదాపు 70 శాతం నోటీసులు అందించడం జరిగిందని, మిగిలిన నోటీసులు కూడా త్వరలోనే పూర్తిగా అందిస్తామని తెలిపారు.



హియరింగ్ కార్యాచరణ ప్రకారం నిర్వహించడం జరుగుతుందని, ఓటర్లు సరైన డాక్యుమెంట్లు సమర్పించేలా వారికి అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. పెండింగ్ ఉన్న నో మ్యాపింగ్, అనామోలీస్ సంబంధిత ప్రక్రియను నెలాఖరులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా రెవెన్యూ అధికారి మోతీరాం, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస రావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, తహసిల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by LINGAM RAJAIAH, and Printed at Vijaya Lakshmi Printing Press , H.No.12-180, Gouthaminagar,Mancheria, Mancherial Telangana-504208, and Published at H.No.12-180, Gouthami-nagar,Mancheria,Mancherial Telangana-504208. Editor: LINGAM RAJAIAH. PRGI. No. TGTEL/25/A5314, lingamrajaiahmncl@gmail.com,8121319896.